


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL   ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి   మంగళవారం 05-07-2022   సంపుటి : 03   సంచిక : 281   పేజీలు : 4   వెల : రూ


# అల్లూరి ఒక మహా అగ్ని కణం: సీఎం జగన్



పశ్చిమ గోదావరి: ఒక మనిషిని.. ఇంకొక మనిషి.. ఒక జాతిని మరొక జాతి.. ఒక దేశాన్ని మరొక దేశం దోపిడీ చేయడానికి వీల్లేని సమాజాన్ని స్వాతంత్ర్య సమరయోధులు ఆకాంక్షించారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. భీమవరం అల్లూరి జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం లక్షలాది మంది ప్రాణాలు అర్పించారన్నారు. అల్లూరి ఒక మహా అగ్ని కణం.. ఆయన తెలుగు గడ్డపై పుట్టడం గర్వకారణమని సీఎం జగన్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తికావస్తున్న నేపథ్యంలో ఈ ఆజాదీ కా అమృత్ మహోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు గారి 125వ జయంతిని పురస్కరించుకుని ఆ మహాయోధుడి విగ్రహాన్ని ఆవిష్కరించడానికి భీమవరం వచ్చిన మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి, గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ గారికి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారికి, వేదిక మీద ఉన్న నా మంత్రివర్గ సహచరులకు, సోదరుడు చిరంజీవి గారికి, ఇతర పెద్దలకు మిత్రులందరికీ సభాధ్యక్షుడి హోదాలో సాదర స్వాగతం పలుకుతున్నాను. నా అన్నదమ్ములకు, అవ్వాతాతలు అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. అల్లూరి సీతారామరాజు గారి 125వ జయంతిని పురస్కరించుకుని మనమంతా ఇవాళ ఏకమయ్యాం. ఒక దేశాన్ని మరో దేశం, ఒక జాతిని ఇంకో జాతి, ఒక మనిషిని మరో మనిషి దోపిడీ చేయడానికి వీల్లేని సమాజాన్ని నిర్మించాలని మన స్వాతంత్ర్య యోధులందరూ కూడా కలలు కన్నారు. ఇది వారిని స్మరించుకుంటూ ఆజాదీ కా అమృత్ మహోత్సవం జరుపుకుంటున్న సంవత్సరం. మన స్వాతంత్ర్యానికి ఈ ఏడాది 75 సంవత్సరాలు నిండుతాయి. అంటే దానర్ధం మనల్ని మనం పాలించుకోవడం ప్రారంభమై ఇప్పటికే 75 సంవత్సరాలు అవుతుంది. మన గడ్డమీద మన పూర్వీకులు మన స్వాతంత్ర్య సమరయోధులు వారి భవిష్యత్తుని, వారి జీవితాన్ని, రక్తాన్ని ధారపోసి మన దేశానికి ఈ స్వాతంత్ర్యాన్ని ఇచ్చారు. అలాంటి స్వాతంత్ర్యం అమృతంతో సమానం. ఇది ఈ అజాదీ కా అమృత్ అనే పదానికి అర్ధం. 75 ఏళ్ల క్రితం వరకు జరిగన మన దేశ స్వాతంత్ర్య సమరంలో, మన జాతీయ ఉద్యమంలో 1757 నుంచి 1947 సంవత్సరం వరకు.. అంటే దాదాపు 190 సంవత్సరాలు ఒక్కసారి తిరిగి చూస్తే.. పరాయి దేశాల, పరాయి పాలన మీద మన దేశం యుద్ధం చేస్తూనే... అడుగులు ముందుకు వేసింది.

# ఆంధ్ర రాష్ట్రం ఒక పుణ్యభూమి: ప్రధాని నరేంద్ర మోదీ



పశ్చిమగోదావరి జిల్లా: ఆంధ్ర రాష్ట్రం ఒక పుణ్యభూమి అని.. ఇలాంటి పుణ్యభూమికి రావడం సంతోషంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భీమవరంలోని అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రధాని.. 30 అడుగుల అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం బహిరంగసభలో తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ఆయన.. అజాదీకా అమృత్ మహోత్సవాలు జరుగుతున్న వేళ.. అల్లూరి 125వ జయంతి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. మన్యం వీరుడు, తెలుగు జాతి యుగ పురుషుడు అల్లూరి అని ప్రధాని కొనియాడారు. యావత్ దేశానికి అల్లూరి సీతారామరాజు స్ఫూర్తి అన్నారు. వీరభూమికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.. రంప ఆందోళన ప్రారంభించి నేటికి వందేళ్లు పూర్తయ్యింది. ఎందరో మహానుభావులు దేశం కోసం త్యాగం చేశారన్నారు. అల్లూరి సీతారామరాజు ఆదివాసుల శౌర్యానికి ప్రతీక. అల్లూరి జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. అల్లూరి తన జీవితాన్ని దేశానికి అంకితం చేశారు. మనదే రాజ్యం నినాదంతో ప్రజలను ఏకతాటిపైకి తెచ్చారు. అల్లూరి చిన్న వయస్సులోనే ఆంగ్లేయులపై తిరగబడ్డారన్నారు. ఉయ్యాల వాడ నరసింహారెడ్డి

## ఆదివాసీ సంగ్రహాలయాలు ఏర్పాటు చేస్తాం

గొప్ప ఉద్యమకారుడన్నారు. దేశాభివృద్ధికి యువత ముందుకు రావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. స్వతంత్ర పోరాటంలో ఆదివాసీల త్యాగాలను స్మరిస్తూ ఆదివాసీ సంగ్రహాలయాలు, లంబసింగిలో అల్లూరి మెమోరియల్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని ప్రధాని అన్నారు. దేశం కోసం బలిదానం చేసిన వారి కలను సాకారం చేయాలన్నారు. అల్లూరికి సంబంధించిన అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ప్రధాని అన్నారు. మొగల్లులోని ధ్యాన మందిరం, చింతపల్లి పీఎస్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. వన సంపదపై ఆదివాసులకే హక్కు కల్పిస్తున్నామన్నారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధిలో భాగంగా మన్యం జిల్లాలను అభివృద్ధి చేస్తామని ప్రధాని అన్నారు. స్వతంత్ర పోరాటంలో ఆదివాసీల త్యాగాలను స్మరిస్తూ ఆదివాసీ సంగ్రహాలయాలు, లంబసింగిలో అల్లూరి మెమోరియల్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ అన్నారు. దేశం కోసం బలిదానం చేసిన వారి కలను సాకారం చేయాలన్నారు. అల్లూరికి సంబంధించిన అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ప్రధాని అన్నారు. మొగల్లులోని ధ్యాన మందిరం, చింతపల్లి పీఎస్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. వన సంపదపై ఆదివాసులకే హక్కు కల్పిస్తున్నామన్నారు. వీరభూమికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.. రంప ఆందోళన ప్రారంభించి నేటికి వందేళ్లు పూర్తయ్యింది. ఎందరో మహానుభావులు దేశం కోసం త్యాగం చేశారని ప్రధాని మోదీ అన్నారు. అల్లూరి సీతారామరాజు ఆదివాసుల శౌర్యానికి ప్రతీక. అల్లూరి జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. అల్లూరి తన జీవితాన్ని దేశానికి అంకితం చేశారు. మనదే రాజ్యం నినాదంతో ప్రజలను ఏకతాటిపైకి తెచ్చారు. అల్లూరి చిన్న వయస్సులోనే ఆంగ్లేయులపై తిరగబడ్డారన్నారు. ఉయ్యాల వాడ నరసింహారెడ్డి గొప్ప ఉద్యమకారుడన్నారు. దేశాభివృద్ధికి యువత ముందుకు రావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వండి: ప్రధానితో సీఎం జగన్

అమరావతి: విభజన వల్ల దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోలుకునేందుకు ప్రత్యేక హోదా ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. సోమవారం గన్నవరం విమానాశ్రయంలో ప్రధానికి వీడ్కోలు పలికిన సీఎం జగన్.. పలు విజ్ఞప్తులతో కూడిన పత్రాన్ని ప్రధానికి అందజేశారు.



విజ్ఞాపన పత్రంలోని ముఖ్యమైన అంశాలు
రీసోర్సు గ్యాప్ గ్రాంటు అంశాన్ని ప్రస్తావిస్తూ.. రూ. 34,125.5 కోట్ల రూపాయలను రీసోర్స్ గ్యాప్ కింద గ్రాంటుగా ఇవ్వాలని కోరారు.

తెలంగాణ డిస్కంల నుంచి ఏపీ జెన్‌కోకు రావాల్సిన రూ. 6,627.28 కోట్లను ఇప్పించాలి.

పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాల ప్రకారం రూ. 55,548.87 కోట్లకు ఆమోదం తెలపండి. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద రాష్ట్రానికి ఇస్తున్న రేషన్ విషయంలో హేతు బద్ధత లేదు. దీనివల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోంది. దానిని సవరించి రాష్ట్రానికి మేలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలి.

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన వైద్యకళాశాలకు తగిన ఆర్థిక సహాయం చేయాలి.

ఏపీఎండీసీకి ఇనుప గనులు కేటాయించాలని ప్రధానికి సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు.

# అల్లూరి సీతారామ రాజు 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మోడీ!



భీమవరం: తెలుగు వీరుడు, మన్యం జాతి యుగపురుషుడు అల్లూరి సీతారామరాజు యావత్ భారతావనికే సూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అల్లూరి జయంత్యుత్సవాల సందరరేగా ఆయన పుట్టిన నేలపై మనమంతా కలుసుకోవడం అదృష్టమన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెద అమిరంలో 30 అడుగుల అల్లూరి కాంస్య విగ్రహావిష్కరణ సందరరేగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. సభా వేదిక పై నుంచే ఆయన వర్చువల్‌గా అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత అల్లూరి కుటుంబ సభ్యులను మోడీ సన్మానించారు. అల్లూరి సీతారామరాజు వెన్నంటే ఉండిన మల్లు దొర మనుమడు బోడి దొరను కూడా ప్రధాని ఈ సందరరేగా సన్మానించారు. ఆ తర్వాత స్వాతంత్ర్య సమరయోధులు పసల క ృష?మూర్తి–అంజలక్ష్మి కుమార్తె పసల క ృష?భారతికి మోడీ పాదాభివందనం చేశారు. మోడీ తన ప్రసంగాన్ని తెలుగులోనే మొదలెట్టారు. 'తెలుగు వీర లేవరా..దీక్షబూని సాగరా..' అని గీతాన్ని ఈ సందరరేగా ఆయన ప్రస్తావించారు. మనం స్వాతంత్ర్యంకు సంబంధించిన అమ ృత్ మహొత్సవ్ వేడుకలు జరుపుకుంటున్నామని కూడా ఆయన తెలిపారు. అల్లూర జీవన ప్రస్థానం మనందరికీ సూర్తిదాయకమని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రం పుణ్యభూమి%ోా%వీరభూమి అని కొనియాడారు. అలాంటి పుణ్యభూమికి రావడం తన అద ృష్టం అన్నారు. అల్లూరి సీతారామ రాజు ఆదివాసీల శౌర్యం, ధైర్యానికి ప్రతీక అని చెప్పుకొచ్చారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందరరేగా ఆయన సూర్తితో మనం ముందుకెళ్తే ఎవరూ మనల్ని ఆపలేరన్నారు. అల్లూరి స్మారక మ్యూజియం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పసల కృష్ణభారతి ఆశీస్సులు పొందిన ప్రధాని మోదీ


పశ్చిమ గోదావరి జిల్లా : స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత పసల కృష్ణమూర్తి కుటుంబాన్ని మోదీ కలిశారు. ఆ యోధుడి కుమార్తె అయిన 90 ఏండ్ల వయసున్న పసల కృష్ణ భారతిని కలుసుకున్నారు. ఆమె పాదాలను తాకి ఆశీస్సులు తీసుకున్నారు. ఆవె మేనకోడలు నుంచి కూడా ఆశీస్సులు కోరారు .పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం తాలూకా విపర్రు గ్రామంలో 1900లో జన్మించిన పసల కృష్ణమూర్తి 1921లో తన సతీమణి అంజలక్ష్మితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధేయవాదిగా సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని ఏడాది జైలు జీవితం గడిపారు. 1978లో ఆయన కన్నుమూశారు.ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోదీ.. భీమవరంలో అల్లూరి సీతారామరాజు 30 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పలువురు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఆంగ్లేయులపై అలుపెరుగని పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు పసల కృష్ణమూర్తి, అంజలక్ష్మి కుమార్తె పసల కృష్ణభారతికి మోదీ పాదాభివందనం చేశారు.



# హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన..

## సిబ్బందిని అప్రమత్తం చేసిన జీహెచ్ఎంసీ

హైదరాబాద్ : జంట నగరాల పరిధిలో సోమవారం రాత్రి వాన దంచికొట్టింది. పలు ప్రాంతాల్లో దాదాపు రెండు గంటల పాటు కుండపోత వర్షం కురిసింది. ఉస్మానియా యూనివర్సిటీ, తార్నాక, బోడుప్పల్, తార్నాక, లాలాపేట, పీర్జాదిగూడ, నాగోల్, మనసూరాబాద్, వనస్థలిపురం, హయత్‌నగర్, తుర్కయాంజల్ వాన పడింది. పెద్ద అంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్, చంపాపేట్, సైదాబాద్, సరూర్‌నగర్, చైతన్యపురి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, అంబర్‌పేట, కొత్తపేట, కర్మన్‌ఘాట్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, గోల్నాక, కాచిగూడ, నల్లకుంట్ల, విద్యానగర్, హబ్సీగూడ, నాచారం, మల్లాపూర్‌తో పాటు పలు ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది.



ఎడతెరిపిలేకుండా కురిసిన వానకు పలు చోట్ల వాహనాల రాకపోకలు స్తంభించాయి. వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అప్రమత్తమైంది. డీఆర్ఎఫ్, ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తం చేసింది. అవసరమైతే తప్ప నగరవాసులు ఇండ్ల నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేసింది.

# అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికపై వైసీపీ స్క్రీనింగ్ షురూ!

విజయవాడ: ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండేండ్ల సమయం ఉండగానే.. వైసీపీ తమ పార్టీ అభ్యర్థులను స్క్రీనింగ్ చేసే పని చేపట్టింది. గత ఎన్నికల్లో ఓడిపోయిన సెగ్మెంట్లలో తగిన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు స్క్రీనింగ్ ప్రక్రియను ప్రారంభించింది. 'మిషన్ 2024' పేరుతో కార్యాచరణ ప్రారంభించిన వైసీపీ.. అన్ని సీట్లు గెలుచుకోవాలనే లక్ష్యాన్ని సాధించాలనేది ముందస్తు ప్రణాళికగా పెట్టుకున్నది.2019 ఎన్నికల తర్వాత వైసీపీలోకి ఫిరాయించిన టీడీపీ ఎమ్మెల్యేలకు పార్టీ టిక్కెట్లు దక్కే అవకాశాలు ఉండగా.. పలు నియోజకవర్గాల్లో ఇప్పటికే పలువురు పేర్లను ప్రకటించడం పార్టీ వ్యూహంలో భాగమని తెలుస్తున్నది. ప్రస్తుతం కొనసాగుతున్న 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ప్రజల నాడిని అంచనా వేయడానికి పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐపీఏపీ) బృందాలలో అధికార పార్టీ ఒత్తిడి తెచ్చింది. ఈ బృందం వైసీపీ ఎమ్మెల్యేల పనితీరును అంచనా వేసి.. 40 మంది పనితీరు బాగా లేదని తేల్చింది. ఈ నివేదికను అనుసరించి రానున్న నెలల్లో వారి పనితీరును మెరుగుపరచుకోవాలని పార్టీ హైకమాండ్ ఇప్పటికే ఆదేశించింది.అంతేకాకుండా ఫిరాయింపు ఎమ్మెల్యేల అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రత్యర్థి వర్గాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. గన్నవరంలో కొన్ని గ్రూపు గొడవల వెనుక ఫిరాయించిన ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, వైసీపీ ఇంఛార్జి యార్లగడ్డ వెంకటరావు హస్తం ఉన్నట్లుగా తేలింది. దీంతో అభ్యర్థులను ముందుగానే అనధికారికంగా ప్రకటించి విభేదాలను పరిష్కరించేందుకు హైకమాండ్ ప్రయత్నాలు ప్రారంభించినట్లుగా తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో కుప్పం అభ్యర్థిగా కేఆర్‌జే భరత్‌ను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర ఇటీవల ప్రకటించారు.పార్టీ ప్లీనరీ సందర్భంగా గన్నవరం నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పేరును మాజీ మంత్రి కొడాలి నాని ప్రకటించారు. మచిలీపట్నం నుంచి పేర్ని వెంకటరామయ్య పోటీ చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో ఆయన కుమారుడు కృష్ణమూర్తిని రంగంలోకి దింపాలని చూస్తున్నారు. ఇదే విషయాన్ని మచిలీపట్నం ప్లీనరీలో కొడాలి నాని ప్రస్తావించి.. తమ పార్టీ అభ్యర్థిగా కృష్ణమూర్తి పేరును ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ, చీరాల, వైజాగ్ వెస్ట్ నుంచి ఫిరాయింపు ఎమ్మెల్యేలు మద్దాలి గిరి, కరణం బలరాం, వాసుపల్లి గణేష్‌ను అభ్యర్థులుగా పరిగణిస్తున్నట్లు ఇప్పటికే సంకేతాలు పంపారు.

# ఏడాది వరకు అల్లూరి జయంతి వేడుకలు : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అమరావతి : స్వాతంత్ర్య సమరయోధులు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఏడాదిపాటు నిర్వహించనున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో అల్లూరి విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ ఆవిష్కరించారు. ప్రధాని పర్యటన ముగిసిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అల్లూరి విగ్రహాన్ని ప్రధాని చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.ఏడాది పాటు నిర్వహించే అల్లూరి జయంతి ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అల్లూరి సంచరించే ప్రాంతాలను పిల్లలను తీసుకెళ్లి చూయించే కార్యక్రమాలను చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. అల్లురి జన్మించిన, బలైన ప్రాంతాలను, పెరిగిన గృహాన్ని భారత ప్రభుత్వం తరుపున భద్రపరిచి, వాటిని పవిత్రమైన స్థలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.



# సంపాదకీయం

మంగళవారం 05-07-2022

## పొంచి ఉన్న కాలుష్య ప్రమాదం

ప్రపంచం లో నానాటికి పెరిగిపోతున్న కాలుష్యం ప్రమాద ఘంటికలు మొగిస్తోందని వాతావరణం ప్రభావం అంశం పై శాస్త్రజ్ఞులు చేసిన పరిశోదనలో వివిధరకాల వాతావరణాలు, వాతావరణ కాలుష్యం వల్ల కొన్నిరకాల గుండె శ్వాస సంబంధిత వ్యాధులు వస్తున్నాయని తేల్చారు. వాతావరణం లో పేరుకు పోయిన కొన్నిరకాల అణువులు పార్టికల్స్, రసాయనాల ప్రభావం తో ఊపిరి తిత్తులలో అస్తమావంటి సమస్యలు మానవులను చుట్టుముడుతున్నాయని అవి ప్రాణాలను హరిస్తున్నాయని ఒక ఆధ్యయనం లో వెల్లడించారు. ప్రపంచం లో పెరుగుతున్న పట్టణీకరణ,పారిశ్రామికీకరణ ఆధునికత పేరుతో మనకు మనం గా ప్రకృతిని నాశనం చేస్తూ సృష్టిస్తున్న రసాయన వ్యర్థాలు వివిదరకాల ఉద్ఘారాల వల్ల వాతావరణం లో మార్పులు రేడియేషన్ వల్ల పరిస్థితి మరింత దిగజారి పోతోంది అని నిపులు హెచ్చరిస్తున్నారు. గాలి కాలుష్యం, నీటి కాలుష్యం, సైతం రసాయనాల చేరికతో కాలుష్యం తన వికృత రూపాన్ని ప్రదర్శిస్తుంది. ప్రపంచం లో వెలుస్తున్న గ్రీన్ హౌస్ లు సాంకేతికత వృద్ధిలోభాగంగా పుట్టుకొస్తున్న ఉద్గారాల వల్ల భూమిపై రేడియేషన్ పెరిగి వివిద రకాల సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మానవులు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి కీలక పాత్ర పోషిస్తుంది అనడం లో సందేహం లేదు. ఒక పరిశోదనలో కొన్ని ప్రాంతాలలో లేదా ప్రత్యేక ప్రాంతాలలోనివసిస్తున్న వారి ఆనారోగ్యం పాలవుతున్నారని. తద్వారా మరణాలు సంభవిస్తున్నాయని వెల్లడించారు. ---ఇందులో కొన్ని కారణాలను కారకాలను పేర్కొన్నారు.గాలి కాలుష్యం,ఇంధనం ఎక్కువగా వినియోగించడం వల్ల వచ్చే పొగల ప్రభావం గుండె సంబంధిత సమస్యలు మరణాల సంఖ్యకు కారణం అవుతోందని నూతన పరిశోదన వెల్లడించింది. శాస్త్రజ్ఞులు చేస్తున్న వాదన లలో మన వాతావరణం లో వస్తున్న మార్పులు కాలుష్యం వల్లే మన ఆరోగ్యం పెను ప్రమాదం లో పడిందని మరణాలకు దారి తీస్తుందని పరిశోదన వెల్లడించింది.చాలా ప్రాంతాలలో శాస్త్రజ్ఞులు చేసిన పరిశోదనలు ప్రజలకు ప్రమాదకర మైన,,రేణువులు,గాలిలో ఉండడం,రసాయనాలు, ఇతర కారకాలు ప్రమాద కరం గా మరాయని మరణాలకు గల కారణాలను అధ్యయనం తెలిపింది .గుండె సంబందిత సమస్యల వల్ల మరణాలు సంభవిస్తున్నట్లు గుర్తించారు. ఇటీవల జరిపిన ప్లాన్ వన్ వాతావరణ కాలుష్య కారకాలు మరణాలు కేవలం గుండె సంబంధిత మరణాల పై పరిశోదనలు చేయడం విశేషం. పరిశోధకులు గుండే సంబందిత మరణాలకు చాలానే కారణాలు ఉన్నాయని గాలి ఇంటిలో కాలుష్యం కూడా కారకంగా తేల్చారు.చాలా రకాల కారకాలు ఆరోగ్యం పై ప్రభావం చూపిస్తాయని ఉదాహరణకు జనటిక్స్ కీలక పాత్ర పోషిస్తుందని.కొన్నిరకాల డిజార్డర్స్ లేదా వ్యాధులకు దారి తీస్తున్నట్లు పరిశోధకులు గుర్తించారు.ఏది ఏమైనప్పటికీ ప్రజలు వారి వ్యవహార శైలి వ్యాధులకు కారణం ఔతోందని వాతావరణం ఆరోగ్యం పై ప్రభావం చూపుతుంది అనడం లో సందేహం లేదు. డబ్ల్యు హెచ్ ఓ లెఖల ప్రకారం 24%మరణాలు కేవలం వాతావరణం కారణమని నిర్ధారించారు. డబ్ల్యు హెచ్ ఓ కొన్నిరకాల వాతావరణ వాస్తవాలు మరణాలకు దోహదం చేశాయని ఈకింద పేర్కొన్న అంశాలు ఉన్నాయని విశ్లేషించారు.నష్ట నివారణ సాధ్య మేనా -అన్నది ఒక పెద్ద ప్రశ్న కాలుష్య నివారణ సాధ్యం కాదని నిపుణులు తేల్చారు. బెర్మింగ్ హాం విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞులు చైనా సంస్థలు చేసిన పరిశోదనలో వాతావరణ కాలుష్యం నుండి వచ్చిన టో క్సిన్స్ రేణువులు మెదడుకు చేరతాయని కనుగొన్నారు. 25 మంది ప్రజల పై చేసిన పరిశోదనలో సేరబ్రో స్పైనల్ ఫ్లూయిడ్ ను పరీక్షించగా రకరకాల మానసిక సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని అందులోనూ రకరకాల టాక్సిక్స్ ఉన్నట్లు సేరబ్రో స్పైనల్ ఫ్లూయిడ్ 32% రోగుల రక్తం లో ఉన్నట్లు గుర్తించారు. ఆరోగ్యంగా ఉన్నవారి వద్ద నుండి 26 రక్తం నమూనాలు సేకరించినట్లు ఒక వ్యక్తిలో కొన్ని రకాల టో క్సిన్స్ ఉన్నట్లు శాస్త్రజ్ఞులు గుర్తించి నట్లు తెలిపారు. పరిశోదనలు చేసిన బర్మింగ్ హాం విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఇసెల్ట్ లిగ్నిచ్ మాట్లాడుతూ మా పరిశోదనా జ్ఞానం వాతావరణం లో పుట్టుకొచ్చే ప్రామదకరమైన కాలుష్య ప్రభావం వల్ల గాలిద్వారా వ్యాపించే ఇతర రేణువులు పార్టికల్స్ ముఖ్యంగా మెదడు నాడీ వ్యవస్థ పైన ప్రభావం చూపించడం వల్లే మెదడు పని తీరు బలహీన పడి శ్వాస సంబందిత సమస్యలు శరీరాన్ని చుట్టుముట్టి సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు వెల్లడించారు.పి ఎం 10 పార్టికల్స్ 10 మైక్రోన్స్ ఇందులో గాలి ద్వారా వైరస్ బ్యాక్టీరియా, పొగ, ఇతర దుమ్ము ధూళి వంటి కారకాలు ఉండవచ్చు. --పి ఎం 2.5 లో కొన్నిరకాల పార్టికల్స్ 2.5 మైక్రాన్ల లో విద్యుత్ ఉత్పదక కేంద్రాల నుండి వెలువడే ధూళి,పొగలు వాహనాల నుండి వెలువడే పొగ ఇతర రసాయనాలు ఉన్నాయని తేల్చారు. 0.1 పార్టికల్స్ వంటివి మానవుల ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని అది శరీరంలో వీటిని ఎదుర్కొనే శక్తి అంతర్గత బద్రత లేదా ఇతర ఫారెన్ బాడీలు రోగనిరోదక శక్తి చాలా బలహీన మౌతోంది. ఇటీవల జరిగిన పరిశోదనలో సైతం 0.1 మైక్రన్స్ రేణువులు అక్సిడెంట్స్ ఒత్తిడి ,గుండె సంబంధిత టాక్సిటీ కి కారణంగా తేల్చారు. రానున్న భవిష్యత్తులో ఎదురయ్యే కాలుష్య సమస్యలను ఎదుర్కోడానికి సంపూర్ణ ఆరోగ్యానికి ఇప్పటినుండే నిర్దిష్ట ప్రణాళికల అమలుకు ప్రతిఒక్కరు సిద్ధం కావాలని నిపుణులు సూచిస్తున్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి-అటు ప్రజలు-స్వచ్చంద సంస్థలు ఉద్యమ స్ఫూర్తితో ప్రయత్నం చేస్తే తప్ప కాలుష్య రహిత ప్రపంచాన్ని సృష్టించాలేమని పేర్కొన్నారు. కాలుష్య రహిత ప్రపంచానికి ప్రతిఒక్కరు కృషిచేయాలి శాస్త్రజ్ఞుల పిలుపు.

# రగిలిపోతున్న రాయపాటి



గుంటూరు జూలై 4, గుంటూరు జిల్లాలో చంద్రబాబు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత ఎన్నికల్లో దెబ్బతిన్న టీడీపీకి చికిత్స చేయాలని నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ టీడీపీ పనితీరు మెరుగుపడలేదు. రాజధాని అమరావతి ఉన్న జిల్లాలో ఈరకమైన పరిస్థితి నుంచి పార్టీని చక్కదిద్దడానికి చంద్రబాబు ప్రయత్నాలు మొదలు పెట్టారు. కార్యకర్తల్లో ఉత్సాహం ఉన్నా నేతలు మాత్రం గడప దాటి బయటకు రావడం లేదు. గత ఎన్నికల్లో రేపల్లె, గుంటూరు తూర్పు నియోజకవర్గాల్లోనే టీడీపీ విజయం సాధించింది. అయితే ఈసారి రాజధాని అమరావతి అంశంతో నెంబర్ రివర్స్ అవుతుందని టీడీపీ అధినేత చంద్రబాబు భావిస్తున్నారు. కానీ అది సాధ్యమయ్యేలా కన్పించడం లేదు. కొందరు నేతలు మాత్రమే యాక్టివ్ గా ఉమ్మడి గుంటూరు జిల్లాలో యాక్టివ్ గా ఉన్నారు. ఒంగోలు మహానాడుకు కూడా నలుగురైదుగురు నేతలు మాత్రమే జనసమీకరణ చేశారన్న నివేదికలు చంద్రబాబుకు అందాయి. ప్రధానంగా రాయపాటి కుటుంబం టీడీపీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. రాయపాటి వయసు రీత్యా ఈసారి పోటీ చేయడం కష?టమే. ఆయన ఇక ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయనని తన సన్నిహితుల వద్ద చెబుతున్నారు. కానీ తన వారసులను మాత్రం పోటీ చేయించాలని కోరుకుంటున్నారు. తమ కుటుంబానికి రెండు సీట్లు కావాలని రాయపాటి సాంబశివరావు ఆ మధ్య చంద్రబాబును నేరుగా కోరారు. కానీ ఒక్క టిక్కెట్ కూడా రాయపాటి కుటుంబానికి ఇవ్వడం కష్టమేనంటున్నారు. ఇంతవరకూ ఆ కుటుంబానికి పార్టీ అధినేత నుంచి స్పష్టమైన హామీ లభించలేదు. సత్తెనపల్లి నియోజకవర్గం టిక్కెట్ ను రాయపాటి శ్రీనివాస్ కు ఇవ్వాలని సాంబశివరావు కోరుతున్నారు. అక్కడ కోడెల కుటుంబానికి ఇవ్వాలని చంద్రబాబు డిసైడ్ అయ్యారంటున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని రాయపాటి శైలజ కోరుతున్నారు. అక్కడ తెనాలి నియోజకవర్గం పొత్తులో భాగంగా జనసేనకు వెళితే ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఇవ్వాలనుకుంటున్నారు. దీంతో అక్కడ శైలజకు అవకాశం లేదు. రాయపాటి కుటుంబానికి నరసరావుపేట లోక్ సభ స్థానం ఇవ్వాలన్న యోచనలో చంద్రబాబు ఉన్నారు. కానీ రాయపాటి కుటుంబం అందుకు ఇష్టపడటం లేదు. దీంతో రాయపాటి సాంబశివరావు కొంత ఆగ్రహంతో ఉన్నారు. ఆయన కుటుంబం కూడా పార్టీకి దూరంగా ఉంటోంది.

# మళ్లీ ఒంటరి పోరేనా

విజయవాడ, జూలై 4,జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈసారి ఎన్నికలను అంత తేలిగ్గా తీసుకోవడం లేదు. 25 ఏళ్లు రాజకీయాలు చేస్తానన్న పవన్ వచ్చే ఎన్నికల్లో మాత్రం తాను తాడో పేడో తేల్చుకోవాలనుకున్నట్లే కనపడుతుంది. గతంలో మాదిరి అమాయకంగా స్టేట్‌మెంట్ లు ఇచ్చేసి అవతల వారికి అధికారం ఇప్పించే పరిస్థితి పవన్ లో ఇప్పుడు కన్పించడం లేదు. ఆయన సన్నిహితుల వద్ద పవన్ సీరియస్ కామెంట్స్ చేసినట్లు తెలుస్తోంది. 2024లో ముఖ్యమంత్రి పదవి దక్కాల్సిందేనని ఆయన గట్టిగా భావిస్తున్నారు. పొత్తులను పవన్ కాదనడం లేదు. అలాగని అవతలి పక్షం శాసించే విధంగా ఉండకూడదన్నది పవన్ ఆలోచన. జనసేనదే అధికారంలో పై చేయిగా ఉండాలని డిసైడ్ అయ్యారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. చంద్రబాబుతో పొత్తును కుదుర్చుకుంటారు. తొలి దఫా చంద్రబాబును ముఖ్యమంత్రిగా అంగీకరిస్తారనుకుందాం. జనసేన నుంచి ఒక ముప్ఫయి ఎమ్మెల్యేలు గెలిచారనుకుందాం. వారిని తన పార్టీలో కలిపేసుకోరన్న గ్యారంటీ ఏంటన్నది పవన్ కల్యాణ్ అనుమానం. 2014లో అవసరం లేకపోయినా వైసీపీ ఎమ్మెల్యేలన 23 మందిని తన పార్టీలోకి తీసుకుని వారిలో నలుగురికి మంత్రి పదవి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారుబాబు ఒంటరిగా పోటీ చేసినా... చంద్రబాబును అంత తేలిగ్గా నమ్మలేమని, ఆయనకు మళ్లీ అధికారం అప్పగించి గెలిచిన ఎమ్మెల్యేలను ఆయన పరం చేయలేమని పవన్ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. వచ్చే ఎన్నికల్లో పొత్తు అవసరం తమకన్నా చంద్రబాబుకే ఎక్కువ అని, ఈసారి ఆయన ఒంటరిగా పోటీ చేసినా గెలవడం కష్టమేనని పవన్ అన్నట్లు తెలుస్తోంది. అందుకే పొత్తుల ప్రస్తావన అటు నుంచి వచ్చేలా చూడాలని, అప్పుడే తాను అనుకున్న మార్గంలో వెళ్లేందుకు పవన్ సిద్ధమయ్యారని సమాచారం.కవేళ విడివిడిగా పోటీ చేసి జనసేన తనకంటూ సీట్లు సాధిస్తే ఎన్నికల అనంతరం కూడా పొత్తుల గురించి మాట్లాడుకోవచ్చని పవన్ అన్నట్లు తెలిసింది. అందుకే పవన్ ఈ రెండేళ్ల పాటు జనంలో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. ప్రధానంగా యాభై స్థానాలపై గురిపెట్టి అక్కడ రెండు, మూడుసార్లు ప్రచారం చేసే విధంగా ప్లాన్ చేసుకుంటున్నారు. అక్కడ బలమైన అభ్యర్థుల కోసం సర్వే కూడా చేయిస్తున్నారని చెబుతున్నారు. చంద్రబాబును నమ్మి పొత్తు కుదుర్చుకుని సీఎం పదవిని అప్పగించే యోచనలో పవన్ కల్యాణ్ లేరన్నది వాస్తవం. అందుకే పవన్ ఈసారి సీఎం కుర్చీపై గట్టిగా కర్చీఫ్ వేశారు

షాకింగ్ కామెంట్స్

ఏపీ ప్రభుత్వ తీరుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ను సమస్యల నుంచి బయటపడేసే బాధ్యతను జనసేనకు అప్పగిస్తే వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి కలిగించవచ్చని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్న పవన్ యువతకు ఉపాధి, ఉద్యోగాల్లేవని మండిపడ్డారు. ప్రెస్‌మీట్లు పెట్టి బూతులు తిట్టడానికీ టైం దొరుకుతుంది గానీ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సమయం ఉండటం లేదని ప్రశ్నించారు. జనవాణి కార్యక్రమం ద్వారా రైతులకు గిట్టుబాటు, కౌలు రైతుల సమస్యలతో పాటు టిడ్కో ఇళ్లు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్యా పథకం సహా అనేక అంశాలపై ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయన్న జనసేనాని.. స్పందన కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం అయితే ఇన్ని ఫిర్యాదులు ఎందుకు వస్తాయని నిలదీశారు. తన నుంచి అద్భుతాలు ఆశించవద్దని, తాను సీఎం ను కానని కేవలం ఒక సగటు మనిషని అన్నారు. ఎన్నికల నాటికి ఎంత మంది నిలబడతారో తెలియదన్న పవన్.. ప్రజల కోసం జనసేన కచ్చితంగా నిలబడుతుందని స్పష్టం చేశారు.ఉద్దానం సమస్య ఎక్కడో మారుమూలగా ఉండేది. మేం మాట్లాడాక ప్రపంచ సమస్యగా మారింది. నాయకుడికి హృదయం ఉండాలి. మనుషులతో మాట్లాడాలి. సమస్యలకు పరిష్కారం వెంటనే రాదు. పదిమందితో మాట్లాడే కొద్దీ పరిష్కారం వస్తుంది. వెనుజులా, శ్రీలంక లాంటి దేశాల్లో వనరులు ఉన్నప్పటికీ సరైన నాయకత్వం లేకపోవడంతో విఫలమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ కు వనరులు తక్కువ. దోచేయడానికి మాత్రం రూ.లక్షల కోట్లు దొరుకుతున్నాయి. సమర్థ నాయకత్వం లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది.

పవన్ కల్యాణ్, జనసేన అధినేత

భీమవరంలో 30 అడుగుల అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు వస్తున్న ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్నట్లు పవన్ కల్యాణ్ చెప్పారు. భీమవరం నుంచి పోటీ చేసిన వ్యక్తిగా తనకు ఇది ప్రత్యేకమని అన్నారు. ఆజాదీ అమృత్ మహోత్సవ్ కార్యక్రమానికి తనకూ ఆహ్వానం పంపినందుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీనివాసా...కోట్లాది ఆస్తులకు రక్షణ ఎక్కడ

తిరుమల, జూలై 4, కలియుగంలో అత్యంత సంపన్నుడైన శ్రీవారికి ఉన్న ఆస్తులు ఎంత?స్వామి వారికి భక్తులు సమర్పించిన ఆస్తుల విలువ ఎంత వుంటుంది?శ్రీవారికి ఏ ప్రాంతాలలో ఆస్తులు ఉన్నాయి ?భక్తులు స్వామి వారికి సమర్పించిన ఆస్తుల సంరక్షించే వ్యవస్థ టీటీడీ వద్ద ఉందా ?వంటి అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీవారి దర్శనార్థం నిత్యం వేల సంఖ్యలో భక్తులు దేశవిదేశాల నుంచి తిరుమలకు తరలి వస్తుంటారు. తమ కోర్కెలు ఇట్టే తీర్చిన స్వామి వారికి కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు భక్తులు.శ్రీవారికి భక్తులు సమర్పించే మొక్కులు అనేక విధాలుగా ఉంటాయి. హుండీలో నగదు చెల్లించే భక్తులు కొందరైతే?.బంగారం చెల్లించే వారి మరికొందరు?ఇక తమ బరువుకు సమానమైన పదార్థాలను తులాభారంగా చెల్లించేవారు ఇంకొందరు. వీరితో పాటు స్వామివారి అలంకరణకు వినియోగించే ఆభరణాలు సమర్పించే వారు మరికొందరు. ఏకంగా శ్రీవారికి విలువైన భూములను కానుకగా సమర్పిస్తారు భక్తులు. ఇక టీటీడీ నిర్వహించే ట్రస్ట్ లకు ఏటా 300 కోట్లు పైగానే విరాళంగా అందిస్తారు భక్తులు. ఇలా శ్రీవారికి భక్తులు సమర్పించిన బంగారం దాదాపు పది టన్నుల పైగా బ్యాంకులో డిపాజిట్ చేసింది టీటీడీ. ఇక ఫిక్స్ డ్ డిపాజిట్ ల కింద 8,500 కోట్ల రూపాయల నగదును వివిధ బ్యాంకుల్లో టీటీడీ డిపాజిట్ చేసింది. వీటి ద్వారా వచ్చే ఆదాయం టీటీడీ హుండీకి తరువాత వచ్చే వాటిలో ప్రధానమైనది. మరో వైపు దేశవ్యాప్తంగా స్వామివారికి ఎన్నో విలువైన భూములను కానుకగా సమర్పించారు భక్తులు. కన్యాకుమారి మొదలుకొని జమ్ము వరకు వివిధ రాష్ట్రాలతో పాటు నేపాల్ వంటి దేశంలో కూడా శ్రీవారికి భక్తులు సమర్పించిన ఆస్తులు ఉన్నాయి.గత ఏడాది టీటీడీ నిరర్ధకమైన శ్రీవారి ఆస్తులు విక్రయించే అంశం వివాదాస్పదం కావడంతో ఇకపై వాటిని విక్రయించకూడదని నిర్ణయిస్తూ తీర్మానం చేసింది పాలకమండలి. దీంతో అసలు టీటీడీ ఆస్తులు ఎక్కడ వున్నాయి? వాటి నిర్వహణ బాధ్యతలు ఎవరు చూస్తున్నారు. వాటి ద్వారా టీటీడీకి వచ్చే ఆదాయం ఎంత? అన్యాకాంత్రమైన భూములు ఏవి?వాటిని స్వాధీనం చేసుకోవడం ఎలా? వంటి అనేక అంశాలను పరిశీలించడానికి నాలుగు బృందాలతో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేసింది టీటీడీ పాలకమండలి. తిరుపతి, విజయవాడ ,విశాఖపట్నం, హైదరాబాదులో టాస్క్ పోర్స్ బృందాలు ఏర్పాటు చెయ్యడంతో వారు పరిశిలన జరిపి టిటిడికి దేశవ్యాప్తంగా 1128 ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు.వీటిలో 2014కు పూర్వమే 173 ఆస్తులను 114 కోట్ల రూపాయలకు టీటీడీ విక్రయించినట్లు గుర్తించారు. ప్రస్తుతం 75 ప్రాంతాలలో వున్న ఆస్థులు 7636 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నట్లు గుర్తించారు. వీటిలో వ్యవసాయ భూములు 1226 ఎకరాలు కాగా?.వ్యవసాయేతర భూములు 6409 ఎకరాలు. 535 ఆస్తులు ప్రస్తుతం టీటీడీ వినియోగంలో వుండగా?159 ఆస్తుల టీటీడీ ఇతరులుకు లీజుకు ఇవ్వడం ద్వారా ఏడాదికి నాలుగు కోట్ల పదిహేను లక్షల ఆదాయం ఆర్జిస్తోంది.ఇక టిటిడి వినియోగంలో లేని 169 ఆస్తులను ఇతరులుకు లీజుకు ఇచ్చే ప్రక్రియను ప్రారంభించింది.మరోవైపు అన్యాక్రాంతమైన 29

ఆస్తులను గుర్తించిన టీటీడీ వాటిని తిరిగి స్వాధీనం చేసుకుంది .20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ఆస్తుల విలువ 23 కోట్లు గా టాస్క్ ఫోర్స్ అధికారులు గుర్తించారు. ఒక్క తిరుపతిలోనే ఐదు ప్రాంతాల్లో ఉన్న విలువైన టిటిడి ఆస్తులను కమిటీ గుర్తించి వాటి అభివృద్ధి పై దృష్టి సారించి .మరోవైపు 74 ఆస్తులకు సంబంధించి కోర్టు కేసులు నడుస్తుండగా ?12 ఆస్తులకు సంబంధించి మాత్రం ఎలాంటి వివరాలు, ఆధారాలు లేవు. ఈ నేపథ్యంలో ఇటీవల తమిళనాడు రాష్ట్రం తంజావురు జిల్లా కబిస్థలం అనే ప్రాంతంలో ఆరు ఎకరాల టీటీడీ స్థలాన్ని గుర్తించింది కమిటీ. గతంలో వంద సంవత్సరాలకు ఈ స్థలాలు లీజుకు ఇవ్వడం?.అప్పటికి టీటీడీ ఏర్పాటు కాకపోవడంతో ?.వాటికి సంబంధించిన రికార్డులు లేకపోవడంతో వాటి గుర్తింపు ఇప్పుడు టీటీడీకి ఇబ్బందికరంగా మారింది.మరోవైపు దేశవ్యాప్తంగా 307 ప్రాంతాలలో టీటీడీ కల్యాణ మండపాలు నిర్మించింది. ఇందులో 166 కల్యాణ మండపాలను నిర్వహణ బాధ్యత ఇతరులకు అప్పగించగా ?29 కల్యాణ మండపాలను దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలకు లీజుకు ఇచ్చింది. వీటి ద్వారా టీటీడీకి ఏటా నాలుగు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల రూపాయలు ఆదాయం లభిస్తుంది. మరో 97 కల్యాణ మండపాలు నిర్వహణ మాత్రం టీటీడీ నిర్వహిస్తోంది. ఈ అనుభవాలను దృష్టిలో వుంచుకుని రాబోయే కాలంలో టీటీడీ ఆస్తుల గుర్తింపు సులభతరం చేయడానికి దేశవ్యాప్తంగా వున్న టీటీడీ ఆస్తులకు జియో ట్యాగింగ్ మరియు జియో పెన్సింగ్ కార్యక్రమం ప్రారంభించింది. దీనితో ఆస్తులను సులభతరంగా గుర్తించవచ్చునని, అవి అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవచ్చంటున్నారు.

# జనసేనకు గంటా జై..?



విశాఖపట్టణం, జూలై 4, గంటా శ్రీనివాసరావు తెలుగుదేశం ఎమ్మెల్యేయే అయినా ఇటీవలి కాలంలో తెలుగుదేశం కార్యక్రమాలలో ఎక్కడా కనిపించడం లేదు. ఆయన రాజకీయంగా క్రియాశీలంగా వ్యవహరించిన సందర్భాలు ఈ మూడేళ్లలో ఎక్కడా కనిపించలేదు. అయితే హఠాత్తుగా ఇటీవల విశాఖలో జనసేన నేత జన్మదిన వేడుకలకు హాజరై ఒక్క సారి అందర్నీ ఆశ్చర్య పరిచారు. జనసేన నాయకుడు బోడేపల్లి జన్మదిన వేడుకల్లో గంటా సందడి చేశారు. దీంతో ఆయన తెలగుదేశం వీడి జనసేన తీర్థం పుచ్చుకోబోతున్నారంటూ ఊగాహానాలు వెల్లువెత్తుతున్నాయి. అ కార్యక్రమానికి గంటాయే కాకుండా వైసీపీ మాజీ ఎమ్మెల్యే మల్ల విజయ ప్రసాద్ కూడా హాజరయ్యారు. ఇటీవలి కాలంలో ఇరువురూ కూడా తమ తమ సొంత పార్టీలకు దూరంగా ఉంటూ వచ్చారు. పార్టీ పరంగా జరిగిన ఏ కార్యక్రమాలకూ వీరు హాజరు కావడం లేదు. అటువంటి వీరిరువురూ జనసేన నేత జన్మదిన వేడుకలకు హాజరు కావడం రాజకీయ ఊహాగానాలకు తావిచ్చింది.మల్ల విజయప్రసాద్ వైసీపీని వీడి జనసేన తీర్థం పుచ్చుకోనున్నారని వైసీపీ వర్గాలే చెబుతున్నాయి. వైసీపీలో ఆయనకు ఇసుమంతైనా గుర్తింపు లేకపోవడం, ఆయనను విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్ చార్జి బాధ్యతల నుంచి తప్పించడంతో వైసీపీలో ఆయనను పక్కన పెట్టారన్నది నిర్ధారణ అయ్యింది.దీంతో ఇటీవల కొంత కాలం నుంచీ మౌనంగా ఉన్న మల్ల విజయ ప్రసాద్ జనసేన వైపు చూస్తున్నారని వైసీపీ వర్గాలే చెబుతున్నాయి. అయితే తెలుగుదేశం ఎమ్మెల్యే గంటా విషయం వేరు. గత మూడేళ్లుగా పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండటంతో తెలుగుదేశం అధినేత చంద్రబాబు కూడా ఆయనను పక్కన పెట్టారు.పార్టీలో ఎటువంటి ప్రాధాన్యతా ఇవ్వడం లేదు. పార్టీ పరంగా జరిగిన ఏ కార్యక్రమంలోనూ కూడా గంటా పాలు పంచుకోలేదు. దీంతో ఆయన తెలుగుదేశంలో ఉన్నా లేనట్టే అన్నట్లుగా ఆయన పరిస్థితి మారింది. ఈ నేపథ్యంలో ఆయన జనసేన వైపు చూపు సారిస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి

# ప్లీనరికి విజయమ్మ డౌటేనా

గుంటూరు, జూలై 4, అధికార వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ జూలై 8, 9 తేదీల్లో జరగనుంది. అందుకు సన్నాహాలు మొదలైనాయి. అయితే ఈ ప్లీనరీని సక్సెస్ చేసేందుకు పార్టీలోని కీలక నేతలంతా రంగంలోకి దిగారు. భారీగా నిర్వహించే ఈ ప్లీనరీకి ఆ పార్టీ గౌరవాధ్యక్షురాలు వైయస్ విజయమ్మ హాజరవుతారా? ఆమె ఆ పదవిలోనే కొనసాగుతారా? లేక ఆ పదవికి రాజీనామా చేసి.. మళ్లీ కుమార్తె వైయస్ షర్మిల వద్దకు వెళ్లిపోతారా? అన్న చర్చ వైసీపీ శ్రేణుల్లో హాట్‌హాట్‌గా నడుస్తోంది.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్‌కి ఆయన తల్లితో చెల్లితో బాగా గ్యాప్ పెరిగింది. ఇందుకు తార్కానమే షర్మిల వైయస్ఆర్ తెలంగాణ పార్టీ స్థాపించడం, తల్లి విజయమ్మ ఆమెతోనే ఉండటం. వైఎస్సార్టీపీ అధ్యక్షురాలిగా షర్మిల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్నారు. ఆమె పాదయాత్ర ఇటీవలే వంద రోజులు సైతం పూర్తి చేసుకొంది. అయితే తెలంగాణలో పార్టీ వద్దన్నా వినకుండా పార్టీ పెట్టడంపై సీఎం జగన్ .. రగిలిపోతున్నారని



అప్పట్లోనే వైసీపీలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. వైఎస్సార్ టీపీ కారణంగానే జగన్‌కు విజయమ్మ, షర్మిలలతో సంబంధాలు చెడ్డాయని కూడా అప్పట్లో మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో ఈనెల 8,9 తేదీలలో జరగనున్న వైసీపీ ప్లీనరీకి వైయస్ విజయమ్మ అయినా హజరవుతారా?అన్న సందేహాలు వైసీపీ శ్రేణుల్లో వ్యక్తమౌతున్నాయి. 2017లో నాడు ప్రతిపక్ష పార్టీ హోదాలో వైఎస్ఆర్సీపీ ప్లీనరీ నిర్వహించింది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు.. అదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకా చెప్పాలంటే.. జగన్ పరిపాలన ముచ్చటగా మూడేళ్లు నిండిన తర్వాత నిర్వహిస్తున్నది. విపక్ష నేతగా జగన్ ఎప్పుడు దీక్షలు చేసినా.. ఎప్పుడు సభలు, సమావేశాలు నిర్వహించినా.. విజయమ్మ.. షర్మిల జగన్ కు అండగా నిలిచారు.ముగ్గురూ ఒకే వేదికపై కూర్చుని ముచ్చట్లాడుకునే వారు. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ముందు ముందు కూడా ఉంటుందన్న నమ్మకం లేదు. అక్రమాస్తుల కేసులో జగన్ చంచల్ గూడ జైల్లో ఉన్న సమయంలో.. జగనన్న వదిలిన బాణాన్నంటూ షర్మిల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర చేశారు. అలాగే రాజన్న రాజ్యం కోసం.. తన బిడ్డకు ఒకే ఒక్క ఛాన్స్ ఇవ్వండంటూ.. ఎన్నికల ప్రచారంలో వైసీపీ గౌరవాధ్యక్షురాలిగా విజయమ్మ కోరారు. ఇప్పుడు ఆ ఇద్దరూ కూడా వైసీపీతో కానీ, అధినేత జగన్ తో కానీ కనీసం కలవడానికి ఇష్టపడటం లేదు. జగన్ తో తల్లీ, సోదరిల విభేదాలు పార్టీకి ఒక విధంగా పెద్ద దెబ్బేనని వైసీపీ వర్గాలే అంటున్నాయి.

# కుప్పంలో గేమ్స్... ప్లాన్స్

తిరుపతి, జూలై 4, కుప్పం లో 2024 లో గెలిచేందుకు వైసీపీ అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తుంది. చంద్రబాబును కుప్పం నియోజకవర్గానికే పరిమితం చేసేందుకు పావులు కదుపుతుంది. ఒకవైపు మైండ్ గేమ్ తో పాటు మరోవైపు గ్రౌండ్ ప్లాన్ ను సిద్ధం చేసుకుంది. తమిళ స్టార్ హీరో విశాల్ కుప్పంలో పోటీ చేస్తారని ప్రచారం చేసింది. అయితే విశాల్ మాత్రం తాను కుప్పంలో పోటీ చేయడం లేదని తేల్చి చెప్పారు. అసలు విషయం ఏంటంటే కుప్పంలో చివరి నిమిషంలో అభ్యర్థిని రంగంలోకి దించాలన్న యోచనలో వైసీపీ నేతలు ఉన్నారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. కానీ ఇటీవల వైసీపీ ప్లీనరీలో వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్సీ భరత్ పోటీ చేస్తారని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రకటించారు. కానీ చివరి నిమిషంలో ఆయన పేరును మార్చే అవకాశముంది. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలో పెద్దిరెడ్డి కుటుంబం పట్టు సాధించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి విజయం తెచ్చిపెట్టింది. చంద్రమౌళి కుమారుడైన భరత్ కు జగన్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు.

## ఎర్రగుంట్లలో చిన్నారులతో కలిసి తల్లి ఆత్మహత్య

కడప బావిలోకి దూకి తల్లి ఇద్దరు బిడ్డలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎర్రగుంట్లలో చోటు చేసుకుంది. సోమవారం ఉదయం ఎర్రగుంట్ల మహేశ్వర్ నగర్ కాలనీకి చెందిన లక్ష్మీదేవి తమ ఇద్దరు చిన్నారులను వెంట తీసుకెళ్లి ఆంజనేయ స్వామి గుడి వెనుకవైపున ఉన్న నాపరాయి గనిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతులు లక్ష్మీదేవి, అక్షయ, రేవంత్గా గుర్తించారు. ఎర్రగుంట్ల పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటన చేరుకున్నారు.

## బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం

### రైల్వే అధికారుల అంచనా

భువనగిరి భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద రైలు ప్రమాద ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. లగేజ్ బోగీల్లో గల బ్యాటరీస్ షార్ట్ సర్క్యూట్ అయ్యారని ప్రాథమికంగా రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు. మంటలను పసిగట్టి ముందే అధికారులు అప్రమత్తమైనట్లు సమాచారం. దగ్ధమవుతున్న బోగీని ఇంజన్ నుంచి తప్పించడంతో పెను ప్రమాదం తప్పింది. పగిడిపల్లి వద్ద సైడ్ ట్రాక్ మీద బోగిని వదిలేసి దక్షిణ ఎక్స్ ప్రెస్ వెళ్లింది. ఘటనలో ప్రయాణికులకు సంబంధించిన లగేజ్ పూర్తిగా దగ్ధం అయ్యింది.

## సుంకర పద్మశ్రీ ఆరెస్టు

గన్నవరం గన్నవరం ఎయిర్ పోర్ట్ వద్ద జాతీయ రహదారిపై కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ బ్యాక్ బెలూన్ తో గో బ్యాక్ మోడి అంటూ నినాదాలు చేపట్టారు. రాష్ట్రానికి మోడీ జగన్ కలిసి మోసం చేస్తున్నారని నినాదాలు చేసారు. ఎయిర్పోర్ట్ వద్ద పద్మశ్రీని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. ప్లే కార్డు తో గో బ్యాక్ మోడీ అంటూ ఆమె నిరసనకు దిగారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

ఆదోని అధికారులంతా సమన్వయంతో పనిచేసి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ పి కోటేశ్వరరావు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అధికారులను ఆదేశించారు ఆదోని లో సీఎం పర్యటన సందర్భంగా కలెక్టర్ ఎస్పి కలిసి ఏఎస్ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైసన్) నిర్వహించారు ఆదోని హార్డ్ అండ్ సెన్స్ కాలేజీలో హెలిపాడ్ మున్సిపల్ హై స్కూల్ నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేస్తున్న వేదిక ను పరిశీలించారు అనంతరం నెహ్రూ మెమోరియల్ హై స్కూల్ లో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేదికపై ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు సభా ప్రాంగణం మొత్తం 8 కంపార్ట్మెంట్లు ఉండగా ఒకటి వీఐపీల కోసం 1 పాత్రికేయుల కోసం మిగతా కంపార్ట్మెంట్లు పిల్లలు వారి తల్లిదండ్రులు ప్రజలు కూర్చునే విధంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు సభా ప్రాంగణానికి వచ్చే పిల్లలకు అల్పాహారం తో పాటు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ .ఎస్ రామ్ సుందర్ రెడ్డి కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ ఆదోని ఆర్డిఓ రామకృష్ణారెడ్డి ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి డీఈవో రంగారెడ్డి ఎస్ ఎస్ ఏ పిఓ వేణుగోపాల్ జెడ్పిసి ఈ ఓ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు

## జిల్లాలో మూడు చోట్ల పసుపు కొనుగోలు

### నాగరాజు మార్క్ ఫెడ్ మేనేజర్

నంద్యాల నంద్యాల జిల్లా కేంద్రంలో సోమవారం నాడు ఓ ప్రకటనలో మార్క్ ఫెడ్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ పసుపు కొనుగోలు ఆళ్లగడ్డ. నంద్యాల. బండిఆత్మకూరు. మూడు చోట్ల కొనుగోలు జరుగుతుందన్నారు . రైతులు పండించిన జొన్న మరియు పసుపు ఉత్పత్తులను గిట్టుబాటు ధరతో కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. జొన్న మరియు పసుపు పంట పై ఈ క్రాఫ్ మరియు రిజిస్టర్ చేసుకున్న రైతులు పసుపు 30 క్వింటాళ్లు, జొన్న కు సంబంధించి 80 క్వింటాళ్లు మార్క్ ఫెడ్ ద్వారా . కొనుగోలు చేస్తామని అన్నారు . ఈ క్రాప్ మరియు ఈ - కె వై సీ చేయించుకున్న రైతులు ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేసుకునేందుకు అర్హులని మేనేజర్ నాగరాజు అన్నారు. జొన్న క్వింటాల్ మద్దతు ధర రు. 2738/-లు(జొన్న రకము : మహేంద్ర మాత్రమే), పసుపు క్వింటాల్ మద్దతు ధర 6850/-ల గిట్టుబాటు ధరతో విక్రయించకోవచ్చని తెలిపారు. రైతులకు ఎవైనా సందేహాలు ఉంటే సమీప రైతు భరోసా కేంద్రంలో తెలుసు కోవచ్చు అన్నారు.

## విశాఖలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ కు నిరసన సెగ

విశాఖపట్నంపద్మనాభం మండలంలో అల్లూరి 125వ జయంతి కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ కు నిరసన సెగ తగిలింది. పాండ్రంకి గ్రామంలో గోస్తని నదిపై బ్రిడ్జి నిర్మించాలంటూ మాజీ మంత్రిని పాండ్రంగి గ్రామస్తులతో పాటు జనసేన పార్టీ నియోజవర్గ ఇన్చార్జ్ పంచకర్ల సందీప్ అడ్డుకున్నారు. ప్లకార్డులు పట్టుకొని గ్రామస్తులు బైఠాయించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు అవంతి శ్రీనివాస్ను అక్కడి నుంచి సభాస్థలికి తీసుకువెళ్లారు.

## 11.50 కోట్ల రూపాయలు చెల్లించాలని ఆర్డీవోకి వినతి పత్రం సమర్పించిన రైతులు

ఆత్మకూరునెల్లూరు జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు కేంద్రల ద్వారా 44 కోట్ల రూపాయలు విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేసి అందులో 70శాతం చెల్లించి ఉన్నారు. రైతులకు చెల్లించవలసిన 11.50 కోట్ల రూపాయలను చెల్లించే విధంగా చూడాలని ఆత్మకూరు ఆర్డీవో బాపి రెడ్డి కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కృష్ణ ప్రసాద్, ఇందూరు వెంకటరమణారెడ్డి, సోమవారం మెమరాండంఇవ్వడం జరిగింది. ధాన్యం కొనుగోలు ఏప్రిల్ 15 నుండి నిలిపివేశారు సుమారు మూడు నెలలుగా రైతులకు చెల్లించవలసిన డబ్బులు చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలో నల్ల బెలూన్లతో నిరసన



భీమవరం జూలై 4 భీమవరంలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను నిరసిస్తూ ఏపీ వ్యాప్తంగా పలు చోట్ల కాంగ్రెస్ ఇతర పార్టీల నేతలు.. నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన తెలిపారు. గన్నవరం విమానాశ్రయం పరిసరాల్లో నల్ల బెలూన్లతో కాంగ్రెస్ నేతలు నిరసన తెలిపారు. ఈ క్రమంలో ఆ పార్టీ నేత సుంకర పద్మశ్రీతోపాటు మరికొందరిని పోలీసులు అరెస్టు చేశారు. అదేవిధంగా మాదిగ హక్కుల పోరాట సమితి..ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు కూడా బ్లాక్ బెలూన్లు ఎగరేశారు.దీంతో వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాఆలోని జంగారెడ్డి గూడెంలో నల్ల బెలూన్లతో కాంగ్రెస్ నిరసన తెలిపింది. ఈ క్రమంలో అక్కడ నుంచి భీమవరం బయల్దేరిన నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాని మోడీ జిల్లా పర్యటనను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెట్టి గురునాథరావు నల్ల బెలూన్లతో నిరసన వ్యక్తం చేశారు.కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి శూన్యమంటూ ఆరోపించా రు. మోడీ పర్యటనకు నల్ల బెలూన్లతో వెళుతుండగా జెట్టి గురునాథ్ రావును పోలీసులు అడ్డుకుని నోటీసులు ఇచ్చారు. ఆపై హౌస్ అరెస్ట్ చేశారు.ప్రధానమంత్రి రాష్ట్ర పర్యటన సందర్భంగా భీమవరం బయలుదేరిన సందర్భంగా గన్నవరం విమానాశ్ర యం సమీప ప్రాంతం నుండి కొన్ని దుష్ట శక్తులు ప్రమాదకర బెలూన్లు ఎగరవేశాయని రాష్ట్ర బీజేపీ చీఫ్ సోము వీర్రాజు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. మోడీ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు నల్ల బెలూన్లు ఎగరవేయడం ద్వారా "భారీ కుట్రకు" పాల్పడినట్టు తెలుస్తోందన్నారు. ఈ సంఘటనపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి దోషుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సంఘటన వెనుక సూత్రధారులు పాత్రధారులు కుట్ర అమలు చేసిన దుష్టశ్తులను వెంటనే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన పై కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేయనన్నట్లు సోము వీర్రాజు తెలిపారు.ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం.. పోలవరం నిదులు సక్రమంగా విడుదల చేయకపోవడం.. రాజధానిపై ఉలుకు పలుకు లేకుండా వ్యవహరించడం.. విభజన చట్టంలోని హామీలను ఇప్పటికీ నెరవేర్చకపోవడం.. వంటి కారణాలతోనే... ప్రధానికి నిరసన తెలిపినట్టు ఆయా పార్టీల వర్గాలు పేర్కొన్నాయి.

# మోసగాడు నరేంద్ర మోడీ



కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.నిరసనకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నరెడ్డి తులసిరెడ్డిహాజరయ్యారు.ముందుగా అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్లేట్లు గెరిటతో శబ్దాలు చేస్తూ గో బ్యాక్ మోడీ అంటూ నినాదాలు చేశారు.నల్ల రిబ్బన్లు ధరించి, మట్టి నీరు ప్రదర్శించి మోకాళ్లపై నిల్చొని నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి, నీలి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్ కు నాడు కాంగ్రెస్ ప్రభుత్వం విభజన చట్టంతో పాటు అనేక వరాలు ప్రత్యేక హోదా, రాయలసీమ ఉత్తరాంధ్రలకు 24 వేల 350 కోట్ల రూపాయల మేర ప్రయోజనాలు కల్పిస్తూ ప్రత్యేక ప్యాకేజీ, కడపకు ఉక్కు పరిశ్రమ, పోలవరం ప్రాజెక్టు కు జాతీయ హోదా, వైజాగ్ -చెన్నై ఇండస్ట్రియల్ క్యారీడార్, ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్, ట్రిపుల్ ఐటీ లాంటి ఎన్నో సంస్థలు తదితర హామీలను ఐదు లక్షల కోట్ల రూపాయల మేర మేలు జరిగేలాచట్టంలోపొందుపరిచారన్నారు. దురదృష్ట వసాతు కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడంతో ఏ ఒక్క హామీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు. కేంద్రాన్ని ప్రశ్నించడంలో అధికారంలో ఉన్న జగన్ పార్టీ, గతంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పూర్తిగా వైఫల్యం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని భవిష్యత్తును తమ స్వార్థ ప్రయోజనాల కోసం మోడీ వద్ద తాకట్టు పెట్టారని ఎద్దేవా చేశారు. బి అంటే బాబు, జె అంటే జగన్, పి అంటే పవన్ , ఈ మూడు పార్టీల కలయిక బీజేపీ అని ,ఈ దుష్ట చతుష్టయ పార్టీలను తరిమికొట్టాలని, అందుకు ప్రజానికం సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ చేసే నైతిక హక్కు ప్రధానికి లేదన్నారు.ఎందుకంటే ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి స్వాతంత్ర సంగ్రామాన్ని వ్యతిరేకించిందని, ఆ సంగ్రామంలో కీలకంగా వ్యవహరించిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ముట్టుకునే అర్హత బిజెపి కోల్పోయిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్రపతి ఎన్నికల్లో ఎంపీలను ఎమ్మెల్యేలను స్వార్థ ప్రయోజనాలకు వాడుకోకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆత్మ ప్రబోధానుసారం ఓటేయాలన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు గోడమీదపిల్లిలావ్యవహరించకుండా రాష్ట్రపతి ఎన్నికలలో ఎవరికి ఓటు వేస్తారో బహిర్గతం చేయాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని 2024లో కచ్చితంగా రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని అందుకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించి మద్దతు ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నజీర్ అహ్మద్, బండి జకరయ్య, సత్తార్, బొజ్జ తిరుమలేష్, మల్లెం విజయభాస్కర్, అరిపుల్లా, చీకటి చార్లెస్, సుబ్బారెడ్డి,వేణుగోపాల్ రెడ్డి లు, జిల్లా నేతలు సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, నజీర్, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, మైనుద్దీన్, కోపూరి శ్రీనివాసులు,రామకృష్ణ, సాదిక్ అలీఖాన్ లు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, లీగల్ సెల్ విక్రమ్ వాడల, బీసీ సెల్ చిన్న కులయప్ప, ఎస్సీ సెల్ గొర్ల శ్రీనివాసులు, ఎన్ ఎస్ యు ఐ బాబు, యూత్ కాంగ్రెస్ లక్ష్మయ్య, మహిళా కాంగ్రెస్ శ్యామలాదేవి, అరుణ, గౌరీ, సంతోషమ్మ, మల్లికా బేగం,ఆసిఫ్ ఖాన్, వేణుగోపాల్, ఆనంద్, ప్రసాద్, హరి అమర్, నరసింహారెడ్డి, ఉత్తన్న, వధూద్ ఖాన్, సత్యం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ,సమ్మెకు సన్నద్ధం అవుతున్న మున్సిపల్ కార్మికులు

బద్వేలు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందడంతో గత్యంతరంలేని పరిస్థితులలో కార్మికులు సమ్మెకు సిద్ధం అవుతున్నారని ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ తీరును ఎండగట్టాలని కోరుతున్న ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి చంద్ర మోహన్ రాజు సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు సోమవారం సిపిఐ కార్యాలయం భవన్లో ఏఐటియుసి సిఐటియు కార్మిక సంఘాల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి అధికారంలోకి రాక మునుపు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు మున్సిపల్ కార్మికులు సమస్యలను నేను అధికారం లోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికులు చేసే సేవలు మరువలేని వాళ్ళ కాళు ళ్ళ కడిగి నీళ్లు నెత్తిన చల్లుతున్న తప్పులేదని గొప్పగా మాట్లాడారు మున్సిపల్ కార్మికులందరూ మా భవిష్యత్తు మారిపోయాయి మాకు అన్న వచ్చాడు పర్మినెంట్ చేస్తాడు అనే ఆశలతో ఉన్నప్పుడు ఆరు వేలు వేతనం పెంచుతానని మొత్తం 18000 చేస్తానని దాన్ని మార్చి మెడికల్ అలవెన్స్ కింద ఆరువేల రూపాయలు ఇచ్చారు అయినప్పటికీ కూడా రాబోయే రోజులలో పర్మినెంట్ చేస్తాడని ఆశ పడినప్పటికీ ప్రయోజనం లేక నిస్సహాయ స్థితిలో ఉండాల్సి వచ్చింది అయినప్పటికీ పీఆర్సీ అమలు నాటికైనా పర్మినెంట్ చేస్తారు అనే అవగాహనలో ఉంటే పిఆర్సి పొందుపరుస్తూ వేతనం 15000 ఇచ్చి ఇవ్వాల్సిన మెడికల్ అలవెన్స్ పూర్తిగా ఆపేశారు ఈరోజు మున్సిపాలిటీ లో పనిచేసే ప్రతి కార్మికుడు కూడా దళిత వర్గానికి చెందిన టువంటి వారే ఎక్కువగా ఉన్నారు కార్మికుల కడుపు కొట్టే విధంగా వ్యవహరిస్తే కార్మిక సంఘాలు చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు ఈనెల 10వ తేదీ అర్ధరాత్రి నుండి మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధం అవుతున్నారని మున్సిపల్ కార్మికులు చేసే నేను సమ్మెకు కార్మిక సంఘాలు నాయకులు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని వారు తెలిపారు .... ఈ సమావేశంలో ఏఐటియుసి ఏరియా అధ్యక్షులు నరసింహ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇర్ల నాగేష్ నాగ దాసరి ఇమ్మానుయేలు మధు సిఐటియు నాయకులు శ్రీనివాసులు హరి గిలక రాజు ప్రవీణ్ సత్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు

కోరుట్ల జూలై 04 నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, జన హృదయ నేత జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు సోమవారం కోరుట్ల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కల్లూరు రోడ్డు లోనో గడి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల మధ్యలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ నోటుబుక్స్, పెన్స్ పంపిణీచేశారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణిచేశారు. ఈ సందర్భంగా కొంతం రాజం, తిరుమల గంగాధర్ లు కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు సంయుక్తంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత రాజకీయ నాయకులు చిన్నప్పటి నుండి రాజకీయలలో ఆసక్తి ఉన్న యువ నాయకులు నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నర్సింగరావు ను భారీ మెజారిటీతో శాసనసభ్యులుగా గెలిపించుకుంటామన్నారు. ఈ జన్మదిన వేడుకలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ,గడ్డం వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు తుపాకుల బాజన్న, బన్న రాజేష్ ,కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్, సహాయ కార్యదర్శులు ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్త, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు పసుల కృష్ణప్రసాద్, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్, మాజీ ఎంపీటీసీ పోతుగంటి వెంకగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని, నుజ్జు, కార్యకర్తలు ,విద్యార్థులు పాల్గొన్నారు

# శివసేన, ఎన్సీపీకి కాంగ్రెస్ షాక్!

ముంబై జూలై 4 సీఎం ఏక్నాథ్ షిండే దెబ్బతో మహారాష్ట్రలో అధికారాన్ని కోల్పోయిన మహా వికాస్ అఘాడీ(శివసేన, కాంగ్రెస్, ఎన్సీపీ, పీడబ్ల్యూపీఐ)కి మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. మొన్నటివరకు మిత్రపక్షాలు శివసేన, ఎన్సీపీతో అధికారాన్ని పంచుకున్న కాంగ్రెస్.. ఇప్పుడు షిండే సీఎం అయ్యాక మనసు మార్చుకున్నట్లు తెలుస్తోంది. మహావికాస్ అఘాడీ కూటమి నుంచి హస్తం పార్టీ బయటకు రావాలనుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీలో షిండే బలం నిరూపించుకున్న కొద్ది సేపటికే కాంగ్రెస్ ఎంవీఏ కూటమి నుంచి వైదొలగాలనుకోవడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది.2019 అసెంబ్లీ ఎన్నికల తర్వాత మిత్రపక్షం బీజేపీ తెగదెంపులు చేసుకుంది శివసేన. ఆ పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే .. ఎన్సీపీ, కాంగ్రెస్తో జట్టు కట్టి మహావికాస్ అఘాడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. రెండున్నరేళ్ల పాటు సీఎంగా కొనసాగారు. అయితే రెబల్ ఎమ్మెల్యేలతో కలిసి ఠాక్రేకు ఏక్నాథ్ షిండే షాక్ ఇచ్చారు. బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి గతవారమే సీఎంగా బాధ్యతలు చెప్పారు.

## వెధిరలో ఘనంగా స్వామి వివేకానంద 120 వర్ధంతి

రామడుగు రామడుగు మండలం వెదుర ఎక్స్ రోడ్డు వద్ద జాతీయ యువజన గ్రహీత ఆలువాల విష్ణు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 120 వర్ధంతిని పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామడుగు ఎస్ఐ కే అంజయ్య స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత సన్మార్గంలో ప్రయాణించాలని కోరారు. స్వామి వివేకానందుడు కేవలం కొన్ని సంవత్సరాలు మాత్రమే బ్రతికిన ఆయనను నేడు మనం కూడా ఆదర్శంగా తీసుకుంటున్నామంటే కారణం ఆయన యొక్క దర్శనీకేతనమే ముఖ్య కారణం అన్నారు. రామడుగు మండల ఎస్సై ఇక బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారిగా విచ్చేసిన ఎస్సై కే అంజయ్య ను యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం రామడుగు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాసారపు తిరుపతి గౌడ్ కోశాధికారి పాన్యాల అశోక రెడ్డిని కూడా యువజన సంఘాల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీతలు రెండ్ల కళింగ శేఖర్ అల్వాల విష్ణు రెండ్ల శ్రీనివాస్, వెదుర వీడిసి చైర్మన్ నాగుల రాజశేఖర్ గౌడ్ యువజన సంఘాల ప్రతినిధులు గజ్జల అశోక్ కొలిపాక కమలాకర్, బూత్కూరి నరేష్ పీచు తిరుపతిరెడ్డి పోచంపల్లి నరేష్ కొడిమ్యాల రాజేశం, పల్లెర్ల శేఖర్ రేణిగుంట బాబు రాజు శనిగరపు అర్జున్ మహేష్ నవీన్ పంతగాని శ్రీధర్ కార్తీక్ సాయి ప్రసాద్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జయంతి వేడుకలు...

విశాఖ అల్లూరి సీతారామరాజు బ్రతికింది కొద్ది సంవత్సరాలు అయినా సరే.. కొన్ని వందల సంవత్సరాల కీర్తిని సంపాదించుకున్నారని పలువురు నేతలు కొనియాడారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలను విశాఖ సీతమ్మధారలో ఘనంగా నిర్వహిం చారు. అల్లూరి విగ్రహానికి మాజీ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పార్లమెంటులో ఏర్పాటు చేయాలని కోరారు. అల్లూరి మైదాన ప్రాంతంలో పుట్టి పెరిగి గిరిజనుల కోసం పోరాడారని గుర్తు చేశారు. ప్రపంచానికి గొరిల్లా యుద్ధ విద్యను నేర్పిన వ్యక్తి అల్లూరి అని కొనియాడారు.

## రామ చంద్రాపురంలో వైకాపా ప్లీనరీ

రామచంద్రాపురం కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం మంత్రి వేణు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి జిల్లా స్థాయి ప్లీనరీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మిధున్ రెడ్డి, మంత్రి విశ్వరూప్, ఇన్ చార్జ్ మంత్రి జోగి రమేష్ ,పార్లమెంటు సభ్యురాలు చింతా అనూరాధ, కాకినాడ సిటీ,రాజోలు, పి.గన్నవరం ,ముమ్మిడివరం, కోత్తపేట, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ మూడేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమావేశంలో వివరించారు. ప్రతిపక్ష పార్టీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని ఓర్వలేక అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరోనా సంక్షోభంతో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడినా వాటిని తట్టుకుని హామీ ఇచ్చినట్టుగానే సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఒక్క జగన్మోహన రెడ్డి కే సాధ్యం అని ., మరి ఏ రాష్ట్రం లో కూడా అమలు చెయ్యలేని పథకాలు ఆయన అమలు చేస్తున్నారని అన్నారు. దేశంలోనే ప్రప్రథమంగా సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ., వచ్చే ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించే దిశగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. సమావేశంలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితర్లు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం పథకానికి ప్రభుత్వం శ్రీకారం



అనంతపురం జూలై 4 ;: అంగన్వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం అందించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గర్భిణులు, బాలింతలు, చిన్నారులను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకూ కేవలం చిన్నారులకే భోజనం వడ్డిస్తున్నారు. శుక్రవారం నుంచి గర్భిణులు, బాలింతలకు కూడా మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారు. జిల్లాలో 2,079 ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు, 223 మినీ అంగన్వాడీ కేంద్రాలున్నాయి. ఇందులో గర్భిణులు 21,480 మంది, బాలింతలు 19,870, ఏడాది లోపు పిల్లలు 20,728, ఏడాది నుంచి మూడేళ్ల లోపు పిల్లలు 64,960 , మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు పిల్లలు 52,140 మంది ఉన్నారు. రక్తహీనత నివారించడం కోసం వీరికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా వీరికి పౌష్టికాహారం అందిస్తున్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా పేదల పాలిటి పెన్నిధి

బద్వేలు వంగవీటి మోహన రంగా75 వ జయంతి ఉత్సవాలలోభాగంగా బద్వేల్ లో మైదుకూరు రోడ్డులోఆర్ అండ్ బి బంగ్లా ఆవరణనో స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా చిత్రపటానికిపూలమాలవేసి నివాళు లు అర్పించడం జరిగిందిపుట్టినరోజు సందర్భంగా 300 మందికి అన్నదాన కార్యక్రమంచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగఅభిమానులు కాప్స్ రాక్స్ కుటుంబ బలిజ సంఘం నాయకులుతదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై గర్జించిన సిపిఎం



కర్నూలు జూలై 04 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేసే అధిక భారాలు తగ్గించాలని, జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ నగరంలో భారీ ర్యాలీని నిర్వహించింది. ఈరోజు ఉదయం 11 గంటలకు స్థానిక సుందరయ్య జంక్షన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ మండలాల నుంచి వచ్చిన వేలాది మంది ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు, కె ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ మోడీ, జగన్ అధికారంలో వచ్చిన నాటి నుండి పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు వేయడం తప్ప ఈ కాలంలో వారు చేసిన మంచి పని అంటూ ఒకటి లేదని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, వెనకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా మోసం చేసిన నరేంద్ర మోడీ ఏ మొహం పెట్టుకుని తెలుగు గడ్డపైన అడుగుపెడతాడని, నరేంద్ర మోడీ ఈ రాష్ట్రంలో అడుగుపెట్టే హక్కు లేదని నేతలు విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తనకు 25 ఎంపీ సీట్లు ఇస్తే ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తాను నన్ను నమ్మండి అని ప్రజలను ఎన్నికల ముందు వాగ్దానం చేసి ఎన్నికల అనంతరం నరేంద్ర మోడీకి అడుగులకు మడుగులు ఒత్తుతూ నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడకుండా బానిస బతుకుతున్నాడని వారు ఘాటుగా విమర్శించారు. ప్రత్యేక హోదా ఇస్తేనే రాష్ట్రపతి అభ్యర్థికి మద్దతు ఇస్తానని ఎందుకు జగన్మోహన్ రెడ్డి అడగట్లేదని వారు ప్రశ్నించారు. ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కంటే జగన్మోహన్ రెడ్డికి తన సొంత ప్రయోజనాలే ముఖ్యంగా చూస్తున్నాడని మోడీకి వ్యతిరేకంగా మాట్లాడితే తనకు ఎక్కడ జైల్లో పెడతాడని భయంతో తేలు కుట్టిన దొంగలా ఉంటున్నాడని వారు విమర్శించారు. అన్నిటికీ సర్వరోగ నివారిణి అంటూ నవరత్నాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని కర్నూలు జిల్లాలో ఎక్కడ ఒక అభివృద్ధి పని జరిగి ఉంటే చూపించాలని మేము ఛాలెంజ్ చేస్తున్నామని వారు సవాల్ విసిరారు. కర్నూలు జిల్లాలో ఎక్కడ చూసినా గుంతలు పడిన రోడ్లు, మురికిపల్లా మారిన మున్సిపాలిటీలు కనబడతాయని వారు విమర్శించారు. కర్నూలు జిల్లాలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ముద్దపప్పుల ఉంటున్నారని

## నగరంలో భారీ ర్యాలీ ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నేతల డిమాండ్.

ఈ జిల్లాలో లక్షలాదిమంది కరువుతో వలస వెళ్తుంటే ఆ వలసలు నివారించడానికి ఎందుకు వేదవతి నదిపై ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయట్లేదు ఎందుకు గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టలేదు, ఎందుకు ఖీఆూ కుడి కాలువ నిర్మాణం పూర్తి చేయట్లేదు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు నిలదీశారు. 2009 తర్వాత కర్నూల్ నగరంలో ఒక మంచినీళ్ల ఓవర్ ట్యాంకు కొరకు నిధులు రాబట్టి నిర్మించలేదని చాలా కాలనీలో వారం రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నా ఎందుకు రెండవ సంవత్సర స్టోరీ కట్టడం లేదని దీనికి స్థానిక ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలని వారు నిలదీశారు. సిపిఎం పార్టీగా మా కార్యకర్తలు నెల రోజులు పాటు జనం కోసం సిపిఎం, ఇంటింటికి ఇజూఎ అనే పేరుతో 26 మండలాల్లో మూడు పట్టణాల్లో లక్ష కుటుంబాలను కలిసి ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగిందని, ప్రజలు ఈ ప్రభుత్వాలు వేసే భారాలను భరించలేకపోతున్నారని వారు విమర్శించారు. తాగడానికి గ్రామాలు గుక్కెడు మంచినీళ్లు కూడా లేవని ప్రజలు మొరపెట్టుకుంటున్నారని, ఒంటరి మహిళలు మాకు పెన్షన్లు తొలగించారని వాపోతున్నారని, పేద పిల్లలు అమ్మ ఒడి రాలేదని గగ్గో లు పెడుతున్నారని, రైతులు మాకు ఎందుకు పంట బీమా రాలేదని రైతులు నిలదీస్తున్నారని వారు తెలిపారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే రోడ్ల నిర్మాణాన్ని చేపట్టకపోతే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని దిబ్బందనం చేయాల్సి వస్తుందని జిల్లా అధికారులు మండలాల వారీగా సమస్యలను తెలుసుకుని రెండేళ్లలోగా పరిష్కారం చేయాలని అలా పరిష్కారం చేయకపోతే ఇక్కడే ప్రజల సమీకరించి ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింప చేస్తామని వారు హెచ్చరించారు. ధర్నా నిర్వహిస్తున్న నాయకుల చెంతకు డిఆర్ఓ గారు వచ్చారు. వారికి సిపిఎం జిల్లా నాయకులు 26 మండలాల్లో ఉన్న స్థానిక సమస్యలతో పాటు, జిల్లాలో ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న 20 రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆఖీూ గారికి ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా నాయకురాలు నిర్మల మాట్లాడుతూ మహిళలకు పెన్షన్లు తొలగించడం దుర్మార్గమని మహిళలు నా అక్కలు నా చెల్లెలు అని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ఎలా పెన్షన్లు తొలగిస్తారని, జగనన్న ని హస్తం దీవించే హస్తమా బస్మాసురుని హస్తమా చెప్పాలని ఆమెను విమర్శించారు కాబట్టి తొలగించిన 52,000 మంది మహిళలకు పెన్షన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామాంజనేయులు పి ఎస్ రాధాకృష్ణ కే వెంకటేశ్వర్లు జి రామకృష్ణ కేవీ నారాయణ నగర కార్యదర్శిలు ఎం రాజశేఖర్, టి రాముడు, వివిధ మండలాల కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ బాబు గురు శేఖర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై గర్జించిన సిపిఎం




కర్నూలు జూలై 04 -: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేసే అధిక భారాలు తగ్గించాలని, జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ కర్నూలు నగరంలో భారీ ర్యాలీని నిర్వహించింది. సోమవారం రోజు ఉదయం 11 గంటలకు స్థానిక సుందరయ్య జంక్షన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ మండలాల నుంచి వచ్చిన వేలాది మంది ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు, కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ, జగన్ అధికారంలో వచ్చిన నాటి నుండి పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు వేయడం తప్ప ఈ కాలంలో వారు చేసిన మంచి పని అంటూ ఒకటి లేదని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, వెనకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా మోసం చేసిన నరేంద్ర మోడీ ఏ మొహం పెట్టుకుని తెలుగు గడ్డపైన అడుగుపెడతాడని, నరేంద్ర మోడీ ఈ రాష్ట్రంలో అడుగుపెట్టే హక్కు లేదని నేతలు విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తనకు 25 ఎంపీ సీట్లు ఇస్తే ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తాను నన్ను నమ్మండి అని ప్రజలను ఎన్నికల ముందు వాగ్దానం చేసి ఎన్నికల అనంతరం నరేంద్ర మోడీకి అడుగులకు మడుగులు ఒత్తుతూ నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడకుండా బానిస బతుకుతున్నాడని వారు ఘాటుగా విమర్శించారు. ప్రత్యేక హోదా ఇస్తేనే రాష్ట్రపతి అభ్యర్థికి మద్దతు ఇస్తానని ఎందుకు జగన్మోహన్ రెడ్డి అడగట్లేదని వారు ప్రశ్నించారు. ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కంటే జగన్మోహన్ రెడ్డికి తన సొంత ప్రయోజనాలే ముఖ్యంగా చూస్తున్నాడని మోడీకి వ్యతిరేకంగా మాట్లాడితే తనకు ఎక్కడ జైల్లో పెడతాడని భయంతో తేలు కుట్టిన దొంగలా ఉంటున్నాడని వారు విమర్శించారు. అన్నిటికీ సర్వరోగ నివారిణి అంటూ నవరత్నాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని కర్నూలు జిల్లాలో ఎక్కడ ఒక అభివృద్ధి పని జరిగి ఉంటే చూపించాలని మేము ఛాలెంజ్ చేస్తున్నామని వారు సవాల్ విసిరారు. కర్నూలు జిల్లాలో ఎక్కడ చూసినా గుంతలు పడిన రోడ్లు, మురికిపల్లా మారిన మున్సిపాలిటీలు కనబడతాయని వారు విమర్శించారు. కర్నూలు జిల్లాలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ముద్దపప్పుల ఉంటున్నారని

## కర్నూలు నగరంలో భారీ ర్యాలీప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నేతల డిమాండ్

ఈ జిల్లాలో లక్షలాదిమంది కరువుతో వలస వెళ్తుంటే ఆ వలసలు నివారించడానికి ఎందుకు వేదవతి నదిపై ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయట్లేదు ఎందుకు గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టలేదు, ఎందుకు ఆర్.డి.ఎస్ కుడి కాలువ నిర్మాణం పూర్తి చేయట్లేదు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు నిలదీశారు. 2009 తర్వాత కర్నూల్ నగరంలో ఒక మంచినీళ్ల ఓవర్ ట్యాంకు కొరకు నిధులు రాబట్టి నిర్మించలేదని చాలా కాలనీలో వారం రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నా ఎందుకు రెండవ సంవత్సర స్టోరీ కట్టడం లేదని దీనికి స్థానిక ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలని వారు నిలదీశారు. సిపిఎం పార్టీగా మా కార్యకర్తలు నెల రోజులు పాటు జనం కోసం సిపిఎం, ఇంటింటికి సిపిఎం అనే పేరుతో 26 మండలాల్లో మూడు పట్టణాల్లో లక్ష కుటుంబాలను కలిసి ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగిందని, ప్రజలు

ఈ ప్రభుత్వాలు వేసే భారాలను భరించలేకపోతున్నారని వారు విమర్శించారు. తాగడానికి గ్రామాలు గుక్కెడు మంచినీళ్లు కూడా లేవని ప్రజలు మొరపెట్టుకుంటున్నారని, ఒంటరి మహిళలు మాకు పెన్షన్లు తొలగించారని వాపోతున్నారని, పేద పిల్లలు అమ్మ ఒడి రాలేదని గగ్గో లు పెడుతున్నారని, రైతులు మాకు ఎందుకు పంట బీమా రాలేదని రైతులు నిలదీస్తున్నారని వారు తెలిపారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే రోడ్ల నిర్మాణాన్ని చేపట్టకపోతే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని దిబ్బందనం చేయాల్సి వస్తుందని జిల్లా అధికారులు మండలాల వారీగా సమస్యలను తెలుసుకుని రెండేళ్లలోగా పరిష్కారం చేయాలని అలా పరిష్కారం చేయకపోతే ఇక్కడే ప్రజల సమీకరించి ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింప చేస్తామని వారు హెచ్చరించారు. ధర్నా నిర్వహిస్తున్న నాయకుల చెంతకు డిఆర్ఓ వచ్చారు. వారికి సిపిఎం జిల్లా నాయకులు 26 మండలాల్లో ఉన్న స్థానిక సమస్యలతో పాటు, జిల్లాలో ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న 20 రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్.డి.ఎస్ కి ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా నాయకురాలు నిర్మల మాట్లాడుతూ మహిళలకు పెన్షన్లు తొలగించడం దుర్మార్గమని మహిళలు నా అక్కలు నా చెల్లెలు అని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ఎలా పెన్షన్లు తొలగిస్తారని, జగనన్న ని హస్తం దీవించే హస్తమా బస్మాసురుని హస్తమా చెప్పాలని ఆమెను విమర్శించారు. కాబట్టి తొలగించిన 52,000 మంది మహిళలకు పెన్షన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామాంజనేయులు పి ఎస్ రాధాకృష్ణ కే వెంకటేశ్వర్లు జి రామకృష్ణ కేవీ నారాయణ నగర కార్యదర్శిలు ఎం రాజశేఖర్, టి రాముడు, వివిధ మండలాల కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ బాబు గురు శేఖర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగులో మళ్లీ సొంత గొంతు వినిపిస్తున్న బబ్లీ బ్యూటీ..!

గార్జియస్ బ్యూటీ రాశీఖన్నా ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్స్ తో బిజీబిజీగా గడుపుతోంది. తెలుగుతో పాటుగా తమిళ మలయాళ హిందీ భాషల్లో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి సినిమాతోనే తెలుగు



ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. ఈ క్రమంలో తెలుగు భాష కూడా నేర్చుకొని సొంత వాయిస్ తోనే డబ్బింగ్ చెప్పగలిగే స్టేజ్ కు రావడం విశేషం.టాలీవుడ్ లో ఎక్కువగా బయట ఇండస్ట్రీల నుంచి ఇంపోర్ట్ చేసుకున్న హీరోయిన్లు ఉంటారు కాబట్టి.. సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడం చాలా అరుదుగా జరుగుతుంది. అయితే ఈతరం కథానాయికలు మాత్రం తమ పాత్రలకు సొంత గాత్రం అందిస్తూ అభిమానులను ఫిదా చేస్తున్నారు. ఆ లిస్టులోకి రాశీఖన్నా కూడా చేరింది. కాకపోతే మిగతా వారి కంటే భిన్నంగా చేసింది.తెలుగమ్మాయి కాకపోయినా తన రెండో చిత్రం 'జోరు' లో ఏకంగా ఓ పాట పాడి అందరినీ ఆశ్చర్యపరిచింది రాశీ. ఆ తర్వాత 'వరల్డ్ ఫేమస్ లవర్' సినిమా కోసం తన వాయిస్ తోనే డబ్బింగ్ చెప్పుకుంది. ఇప్పుడు లేటెస్టుగా 'థ్యాంక్యూ' చిత్రం కోసం రాశీఖన్నా తన సొంత గొంతును వినిపించబోతున్నట్లు తెలుస్తోంది.యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య హీరోగా విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా "థాంక్యూ". దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రంలో రాశీ ఖన్నా మెయిన్ హీరోయిన్ గా నటించింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉన్న ఈ చిత్రాన్ని 2022 జులై 22న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు. ఈ సినిమాలో తన పాత్ర కోసం రాశీ సొంత వాయిస్ తో డబ్బింగ్ చెప్పుకుంటోంది.నిజానికి రాశీ నార్త్ అమ్మాయి అయినప్పటికీ.. తెలుగు మరియు తమిళ భాషలను అనర్గళంగా మాట్లాడగలదు.. వినగలదు మరియు అర్థం చేసుకోగలదు. సినిమా ఫంక్షన్స్ లో తెలుగులోనే మాట్లాడుతూ అందరినీ ఆకట్టుకుంటుంది. రాబోయే అన్ని సినిమాల్లోనూ రాశీ తన ఓన్ వాయిస్ తోనే డబ్బింగ్ చెప్తుందేమో చూడాలి.ఇకపోతే రాశీఖన్నా హీరోయిన్ గా నటించిన మరో తెలుగు సినిమా 'పక్కా కమర్షియల్' రిలీజ్ కు రెడీ అయింది. గోపీచంద్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ జులై 1న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అలానే తమిళ్ లో కార్తీ సరసన 'సర్దార్'.. ధనుష్ తో 'తిరుచిత్రంబలం' వంటి సినిమాలు చేస్తోంది రాశీ.అంతేకాదు దాదాపు పదేళ్ల గ్యాప్ తర్వాత 'యోధ' అనే సినిమాతో బాలీవుడ్ లో రీఎంట్రీ ఇవ్వబోతోంది. ఇప్పటికే 'రుద్ర: ది ఎడ్జ్ ఆఫ్ డార్క్ నెస్' అనే వెబ్ సిరీస్ తో డిజిటల్ ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. త్వరలో 'ఫర్జి' అనే ఒరిజినల్ తో పలకరించబోతోంది.

# బాలీవుడ్ హీరోలకు ధీటుగా ఆ రెండు సినిమాలు

తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర హీరోలు మెల్లగా వారి మార్కెట్ స్థాయిని ప్రపంచవ్యాప్తంగా విస్తరింప చేసుకుంటున్నారు. ఇంతకుముందు అగ్ర హీరోలుగా ఉన్న బాలీవుడ్ హీరోలతో సమానంగా ఏ మాత్రం తీసిపోని విధంగా మన హీరోలు ముందుకు కొనసాగుతున్నారు.కప్పుడు బాలీవుడ్ హీరోల సినిమాలు మాత్రమే బాక్సాఫీస్ వద్ద అత్యధిక స్థాయిలో ఓపెనింగ్స్ అందుకునేవి. ఇక ఇప్పుడు వారితో సమానంగా టాలీవుడ్ హీరోలు భారీ స్థాయిలోనే ఓపెనింగ్స్



అందుకుంటూ వస్తున్నారు.ఇటీవలకాలంలో నిజానికి బాలీవుడ్ ఇండస్ట్రీలో బాక్సాఫీసు వద్ద ఆశ్చర్యపరిచే విధంగా ఏ హీరో కూడా సక్సెస్ అందుకోలేకపోయాడు. చాలావరకు సినిమాలో ఓపెనింగ్స్ లోనే చతికిల పడ్డాయి. ఇక మిగతా పాన్ ఇండియా సినిమాలు మాత్రం భారీ స్థాయిలో ఓపెనింగ్స్ అందుకోవడం విశేషం. ఇక రాబోయే రోజుల్లో మాత్రం బాలీవుడ్ లో అసలైన సినిమాలు రాబోతున్నాయి.అందరి ఫోకస్ అయితే 2023 సినిమాల పైనే ఉన్నాయి. ముఖ్యంగా షారుక్ ఖాన్ పటన్ సల్మాన్ ఖాన్ టైగర్ 3 రణ్బీర్ కపూర్ ఎనిమల్ హృతిక్ రోషన్ ఫైటర్ అలాగే షారుక్ అట్లీ కలయికలో రానున్న జవాన్ సినిమా కూడా తప్పకుండా బాక్సాఫీస్ వద్ద భారీ స్థాయిలో ఓపెనింగ్స్ అందుకునే అవకాశం ఉన్నాయి.అయితే 2023 లో వచ్చే సినిమాలలో బాలీవుడ్ సినిమాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా 2 తెలుగు సినిమాలు మాత్రం దాదాపు 40 కోట్లకు పైగా ఓపెనింగ్స్ అందుకునే అవకాశం అయితే ఉంది.అందులో ముఖ్యంగా అల్లు అర్జున్ పుష్ప సెకండ్ పార్ట్ తో పాటు ప్రభాస్ నటించిన ఆదిపురుష్ సినిమా కూడా బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఈజీగా అక్కడి స్టార్ హీరోల రేంజిలో ఓపెనింగ్స్ అందుకుంటాయి అని చెప్పవచ్చు. ఇక ప్రతి ఏడాది కూడా బాలీవుడ్ లోనే అత్యధికంగా బిజినెస్ జరిగుతుండగా 2022లో మాత్రం టాలీవుడ్ ఆ రికార్డును బ్రేక్ చేసింది. ఈ ఏడాది మిడిల్ లోనే టాలీవుడ్ లోనే దాదాపు 1800 కోట్ల బిజినెస్ జరిగింది. కాబట్టి 2023లో అంతకంటే ఎక్కువ స్థాయిలో బాలీవుడ్ కంటే ఎక్కువగా టాలీవుడ్ డామినేట్ చేసే అవకాశం ఉంది.

# మీ జుట్టు రంగు ఫేడ్ అవ్వకుండా ఈ చిట్కాలను ఇంట్లోనే ప్రయత్నించండి..



హెయిర్ కలరింగ్ జుట్టు యొక్క మెరుపును పెంచుతుంది మరియు మీరు ఒక శుభకార్యంలో లేదా ఆఫీస్, లేదా ఒక సమూహంలో ప్రత్యేకంగా కనబడేలా చేస్తుంది. ఆకుపచ్చ, నీలం, ఎరుపు వంటి జుట్టు రంగులు జుట్టు అందాన్ని పెంచుతాయి. హెయిర్ కలర్స్ తో నెలంతా మెరిసిపోవాలంటే కలర్ ఫేడ్ అవ్వకుండా కాపాడుకోవాలి. మీరు మీ జుట్టు రంగును ఎక్కువ కాలం రిఫ్రెష్‌గా ఉంచాలనుకుంటే, ఈ చిట్కాలను అనుసరించండి. జుట్టు రంగు ఎంతకాలం ఉంటుంది? సాధారణంగా హ్యారీకట్ ఎంతకాలం కొనసాగుతుంది అనే ప్రశ్న మీకు ఉంటే, అది మీరు ఉపయోగించే రంగు మరియు మీ జుట్టుపై ఆధారపడి ఉంటుంది. మీరు సెమీ-పర్మనెంట్ హెయిర్ కలర్ ఉపయోగిస్తే, అది ఒకటిన్నర నెలల వరకు ఉంటుంది. కానీ జుట్టు చిట్లినా లేదా పాడైపోయినా అది కొద్దికాలం పాటు ఉంటుంది. మీరు పర్మనెంట్ హెయిర్ కలర్ ఉపయోగిస్తే దాదాపు ఆరు నెలల వరకు ఉంటుంది. మీ జుట్టు యొక్క ఆకృతి మరియు మీ జుట్టు యొక్క సహజ రంగు అది ఎంతకాలం కొనసాగుతుంది అనే దానిపై ఆధారపడి ఉంటుంది. మీకు చీలిక జుట్టు ఉంటే, రంగు త్వరగా వాడిపోతుంది. కొందరిలో హెయిర్ పిగ్మెంట్ మాలిక్యులర్ సైజు వల్ల త్వరగా మాయమవుతుంది. ఎర్రటి జుట్టు రంగు త్వరగా వెళ్లిపోతుంది. పింక్ రంగు అస్పష్టమైన జుట్టు నారింజ రంగులోకి మారవచ్చు. హెయిర్ కలర్ ఎక్కువసేపు ఉండాలంటే ఏం చేయాలనే దానిపై చిట్కాలు క్రింద ఉన్నాయి. మీ అందం పెంచుకోవడానికి పౌడర్ బ్లష్, క్రీమ్ బ్లష్ లో ఏది సూటవుతుందో చూసెయ్యండి... 1.చర్మానికి మెరుపు చికిత్స ఇవ్వండి మీ జుట్టుకు నిగనిగలాడే రూపాన్ని అందించడానికి, సెమీ-పర్మనెంట్, స్పష్టమైన పూత రంగులను ఎంచుకోండి. ఇది జుట్టును మెరిసేలా చేస్తుంది మరియు ముందుగా సెట్ చేయబడిన శాశ్వత రంగును లాక్ చేస్తుంది. ఇది మీ జుట్టు రంగును రిఫ్రెష్ చేయడానికి ఒక చికిత్స. ఇది అమ్మోనియాను కలిగి ఉండదు మరియు కొన్ని జుట్టు రంగు నుండి భిన్నంగా ఉంటుంది మరియు తరచుగా ఉపయోగించడం కోసం సురక్షితంగా ఉంటుంది. మీరు దీన్ని ఇంట్లో చేయవచ్చు. ఇది మీ జుట్టు యొక్క మెరుపును పెంచుతుంది. జుట్టు నిస్తేజంగా కనిపించదు. ఈ ఆహారాలు తింటే... మీరు నయనతారలా కాంతివంతమైన చర్మాన్ని పొందవచ్చు 2. తరచుగా స్నానం చేయడం కొంతమంది వారానికి నాలుగు సార్లు చేస్తారు. కానీ హెయిర్ కలరింగ్ తర్వాత జుట్టుకు పదే పదే తలస్నానం చేస్తే జుట్టు రంగు త్వరగా వాడిపోతుంది. అలాగే, జుట్టును తరచుగా కడగడం వల్ల జుట్టు రఫ్ గా మారుతుంది, ఇది చీలికకు దారితీస్తుంది, ఇది రంగును బహిర్గతం చేస్తుంది. మీరు వారానికి రెండుసార్లు రంగు వేస్తే మంచిది. జుట్టుకు గుడ్డును వాడాక.. వాసన వస్తోందా? అయితే వీటిని కలపండి... 3. జుట్టు అడుగు భాగంలో కన్సీలర్ ఉపయోగించండి ప్రస్తుతం మార్కెట్లో అనేక రకాల హెయిర్ కన్సీలర్లు అందుబాటులో ఉన్నాయి. ఇది కొన్నిసార్లు అవసరమైన సమయాల్లో మిమ్మల్ని కాపాడుతుంది. జుట్టు పెరగడానికి రీ-డైయింగ్‌కు బదులుగా మీరు హెయిర్ కన్సీలర్‌లను ఉపయోగించవచ్చు. అయితే, ఇది శాశ్వతమైనది కాదు, కానీ షాంపూ లేదా నీరు త్రాగేటప్పుడు ఇది మసకబారుతుంది. 4. మురికిని బయటకు తీయండి మీ జుట్టు మరియు తలపై ఉండే మురికి, చుండ్రు మరియు రసాయనాలు పేరుకుపోవడం వల్ల మీ జుట్టు రంగులు నిస్తేజంగా మారుతాయి. దీని నుండి ఉపశమనం పొందడానికి మరియు మీ జుట్టు రంగును ప్రకాశవంతం చేయడానికి మంచి షాంపూ లేదా డిటాక్స్ ఉత్పత్తిని ఉపయోగించండి. వెంట్రుకలు మరియు శిరోజాలను తొలగించడానికి, ఆపిల్ సైడర్ వెనిగర్‌ను అదే మొత్తంలో నీటిలో కలిపి కడిగేయవచ్చు. అయితే వెంటనే రంగు వేసుకున్న జుట్టుకు క్లారిఫై షాంపూని ఉపయోగించకండి, దీని వల్ల రంగు త్వరగా వాడిపోతుంది. 4. క్రాన్బెర్రీ జ్యూస్ ఉపయోగించండి కాన్‌బెర్రీ జ్యూస్‌ని ఇంట్లోనే మీ హెయిర్ కలర్ చేయడానికి ఉపయోగించవచ్చు. కాన్బెర్రీ రసంలో జుట్టు కడగాలి. మీరు రెడ్ హెయిర్ కలర్ వేసుకున్నా, మీ జుట్టు ఆకర్షణీయంగా మరియు మెరిసేలా చేస్తుంది.

# హృతిక్ వల్లనే బడ్జెట్ భారీగా పెరిగిపోయిందట!

తమిళనాట 2017లో వచ్చిన భారీ హిట్ చిత్రాలలో 'విక్రమ్ - వేద' ఒకటి. మాధవన్ - విజయ్ సేతుపతి ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా భారీ వసూళ్లను రాబట్టింది. కేవలం 11 కోట్లతో నిర్మించిన ఈ సినిమా అక్కడ 60 కోట్లను వసూలు చేసింది. వివిధ భాషలకి చెందిన మేకర్స్ ఈ సినిమా రీమేక్ హక్కుల కోసం పోటీపడ్డారు.బాలీవుడ్ లో ఈ సినిమాను బడా బ్యానర్లు కలిసి నిర్మిస్తున్నాయి. తమిళంలో ఈ సినిమాను తెరకెక్కించిన పుష్కర్ - గాయత్రి హిందీలోను దర్శకత్వం వహించారు. ప్రధానమైన పాత్రల్లో హృతిక్ రోషన్ - సైఫ్ అలీఖాన్ నటించారు.పుష్కర్ - గాయత్రికి ఈ కథపై పూర్తి పట్టు ఉండటం వలన బడ్జెట్ తమ అదుపులోనే ఉంటుందని భావించారట. ఈ సినిమా కోసం అవసరమైన సెట్స్ ను ఉత్తరప్రదేశ్ లో వేయాలనే ఒక నిర్ణయానికి వచ్చారట. అయితే హృతిక్ మాత్రం దుబాయ్ లో సెట్ వేయాలని పట్టుబట్టాడట. విధంగా చేయడం వలన ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయిందని అంటున్నారు. ఇక షెడ్యూల్స్ లో అనుకోని మార్పులు జరగడం కూడా బడ్జెట్ పై ఎఫెక్ట్ చూపిందని చెబుతున్నారు.ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్ గా సైఫ్ అలీఖాన్ నటించగా గ్యాంగ్ స్టర్ పాత్రలో హృతిక్ రోషన్ కనిపించనున్నాడు. ఈ ఇద్దరి క్రేజ్ ను .. వారికి గల మార్కెట్ ను దృష్టిలో పెట్టుకునే ఒక బడ్జెట్ అనుకున్నారట. అయితే అది కాస్తా ప్లానింగ్ మార్పువలన పెరిగిపోయిందని అంటున్నారు.తమిళంలో మాదిరిగానే హిందీలోను ఈ సినిమా 'విక్రమ్ - వేద' టైటిల్ తోనే రూపొందుతుండటం విశేషం. సెప్టెంబర్ 30వ తేదీన ఈ సినిమాను విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**